Postel No. MBN/08/2016-2018

పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాశ్రమాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895


# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :24 సంచిక :299 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు మంగళవారం 24 ఫిబ్రవరి 2026 పేజీలు :12 వెల రూ5 /-




## బంగారం ధరలు అందుకే పెరుగుతున్నాయి

ఆర్థిక మంత్రి

న్యూ ఢిల్లీ:ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేపట్టడంతోనే బంగారం ధరకు రెక్కలు వచ్చాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారమన్ అన్నారు. ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డ్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో లేవన్నారు. ఈ పరిణామాలను ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు గమనిస్తోందని చెప్పారు. ఇక ఇటీవల అమెరికా సుంకాల్లో మార్పుల ప్రభావాన్ని భారత ఆర్థిక వ్యవస్థపై అంచనా వేయడం చాలా తొందరపాటు అవుతుందని పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టులో గౌరవెల్లి

# ప్రాజెక్ట్ కేసు గెలుస్తాం

మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23** : గౌరవెల్లి ప్రాజెక్టు.. అనేక కారణాలు, లీగల్ సమస్యల వల్ల ఆలస్యం అవుతుందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్.. సచివాలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్టు కాలువల భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేసేలా సమీక్షా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టు కోసం తమ మీద ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ మూడు జిల్లాల కలెక్టర్‌లు, రాష్ట్ర అడ్వకేట్ జనరల్, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని అన్నారు.


**లీగల్ ఇబ్బందులపై చర్చ..**

గౌరవెల్లి ప్రాజెక్టులో లీగల్ ఇబ్బందులు ఎలా క్లియర్ చేయాలో చర్చించామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు భూసేకరణ, పనుల వేగవంతంపై ఎలా ముందుకు వెళ్లాలో చర్చించామన్నారు. భూసేకరణ విషయంలో హామీ ఇచ్చామని తెలిపారు. సంబంధిత నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చామని అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు సుప్రీంకోర్టులో ఈ ప్రాజెక్టు కేసు విచారణ ఉందని ప్రస్తావించారు. సర్వోన్నత న్యాయస్థానంలో ఎన్వీరాన్‌మెంట్ కేసు గెలుస్తామనే విశ్వాసం తమకుందన్నారు. గౌరవెల్లి



ప్రాజెక్టును అన్ని విధాలుగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టు నీళ్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి రావడానికి కావల్సిన పెండింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులు, ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## 25 నుంచి ఇంటర్ పరీక్షలు



**హైదరాబాద్ ఫిబ్రవరి 23:**తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 25 నుంచి మార్చి 18 వరకు జరగనున్న ఈ పరీక్షల నిర్వహణపై ఇంటర్ బోర్డు సెక్రటరీ, ఐఏఎస్ అధికారి కృష్ణాదిత్య కీలక వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది మొత్తం 9,97,075 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాబోతున్నారు. ఇందులో మొదటి సంవత్సరం నుంచి 4,89,126 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 5,07,949 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 1,495 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 404 ప్రభుత్వ కళాశాలలు, 221 ఎయిడెడ్ కాలేజీలు, 863 ప్రైవేట్ జూనియర్ కళాశాలలతో పాటు 7 ఇతర విద్యా సంస్థలను సెంటర్లుగా ఎంపిక చేశారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రైవేట్ కాలేజీల్లో అధికంగా - మిగతా3లో

## నా పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకూ అనుమతి లేదు

### కేటీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23** : తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకూ అనుమతి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. తన పేరుతో కొంతమంది సంస్థలు ఏర్పాటు చేసిన విషయంపై ఆయన స్పందించారు. ఎవరైనా పనిచేయాలనుకుంటే బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేటీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన'.. పేరుతో కార్యకలాపాలు చేపట్టవద్దని చెప్పారు. తన పేరుతో ఎలాంటి సంస్థలకూ అనుమతి లేదని.. అలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోమని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇలాంటి సంస్థలకు ఎటువంటి గుర్తింపు, అనుమతి లేదనే విషయాన్ని అందరూ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా



పనిచేయాలనుకుంటే ఖచ్చితంగా భారత రాష్ట్ర సమితి పరిధిలోనే పనిచేయాల్సి ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. తన పేరుతో పలు సంస్థల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను ఆపేయాలని.. తనపై అభిమానం ఉన్నవాళ్లు భారత రాష్ట్ర సమితితో కలిసి పని చేయొచ్చని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్ గా

# 'హైదరాబాద్'...

### 'రెడీ టూ వర్క్ ఫోర్స్' గా తెలంగాణ యువత

### ఆవిష్కరణలకు ఊతమిచ్చే ఇన్నోవేషన్ ఎకో సిస్టం

### 'ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

ఐటీ మాత్రమే కాకుండా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, ఏరో స్పేస్, మాన్యుఫ్యాక్చరింగ్, ఫిన్ టెక్, డీప్ టెక్, రిటైల్ తదితర రంగాల్లోనూ హైదరాబాద్ ను 'గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్'గా మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. అందుకోసం... పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తీర్చిదిద్దడం, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే గ్లోబల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై




ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సోమవారం నానక్ రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో అంతర్జాతీయ బీమా దిగ్గజం హార్ట్ ఫోర్డ్ 1.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 1200 మంది ఉద్యోగుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన 'ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అంతర్జాతీయ విస్తరణలో భాగంగా రెండు శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన హార్ట్ ఫోర్ట్ హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం ఇక్కడి ప్రతిభకు, డిజిటల్ ఇంజనీరింగ్‌లో మన నాయకత్వానికి దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. ఈ కేంద్రం ద్వారా ఏఐ, రిస్క్ ఇంటెలిజెన్స్‌తో - మిగతా3లో

## రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే

# దేశంలో రుగ్మతలకు పరిష్కారం

### దేశంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయాలని బిజెపి ప్రయత్నం చేస్తుంది

### ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలి రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో మాట్లాడారు. "కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలి" అన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారు అని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదు అన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి



వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు - మిగతా3లో

## రాహుల్

# తప్పుకోవాలి..

### మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు

**కోల్‌కతా:** కాంగ్రెస్ వెటరన్ నేత మణిశంకర్ అయ్యర్ మరోసారి సొంత పార్టీపై విమర్శల దాడి చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ప్రశ్నించారు. 'ఇండియా' కూటమి సారథ్య బాధ్యతల నుంచి రాహుల్‌గాంధీ తప్పుకోవాలని, ఆ బాధ్యతలను ప్రాంతీయ పార్టీల నేతలకు అప్పగించాలని కోల్‌కతాలో మీడియాతో మాట్లాడుతూ ఆయన సూచించారు. మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, ఎంకే స్టాలిన్, తేజస్వి యాదవ్ వంటి సమర్థులైన నేతలు రాహుల్ గాంధీ నుంచి పగ్గాలు చేపట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల పలు ఎన్నికల్లో వైఫల్యాలను చవిచూడడాన్ని అయ్యర్ ప్రస్తావిస్తూ, మమతా బెనర్జీని దూరం చేసుకోవడం వల్లే కాంగ్రెస్ బలహీనపడిందని అభిప్రాయపడ్డారు. మమతా బెనర్జీ లేకుంటే 'ఇండియా' కూటమి ఉనికికే ప్రమాదమని అన్నారు. కూటమి బాధ్యతలను తన చేతిలో పెట్టుకోకుండా ప్రాంతీయ పార్టీల నేతలైన స్టాలిన్, మమతా దీదీ, అఖిలేష్, తేజస్వి, ఇంకెవరికైనా రాహుల్ గాంధీ అప్పగిస్తారని ఆశిస్తున్నానని, వారయితే ఎక్కువ సమయం కేటాయించగలరని అయ్యర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీపై మణిశంకర్ అయ్యర్ నిశిత విమర్శలు చేయడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల



కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పాల్గొన్న ఒక కార్యక్రమానికి అయ్యర్ హాజరయ్యారు. పినరయి విజయన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనపై ప్రశంసలు కురిపించారు. త్వరలో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పినరయి విజయన్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో నెట్టింది. మణిశంకర్ అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదని, ఆయన వ్యాఖ్యలు, వ్యాసాలు పూర్తిగా - మిగతా3లో

## సంపాదకీయం

# ఏఐ క్యాపిటల్‌గా భారత్

అమెరికా వాణిజ్య ఆధిపత్యం, చైనా ఒంటెత్తు పోకడలకు భిన్నంగా భారత్ ఒక 'మూడవ మార్గాన్ని' ప్రపంచానికి పరిచయం చేయబోతున్నదని చెప్పవచ్చు. కీలకమైన సంస్థల డేటా సెంటర్లు ఇండియాలో ఏర్పాటు చేస్తుండటంతో అంతర్జాతీ యంగా కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలా పనిచేయాలి? దాని పరిమితులు పరిధులు కూడా నిర్ణయించే దిశగా అడుగులు వేస్తున్నది. ఈ సదస్సు చివరిరోజున అంటే ఫిబ్రవరి 20వ తేదీన భారత్ 'ఢిల్లీ డిక్లరేషన్' పేరిట ఓ డ్రాఫ్ట్ విడుదల చేయ బోతున్నది. అది భవిష్యత్తులో ఏఐ ఎలా పనిచేయాలన్న విధివిధానాలకు మార్గదర్శకంగా నిలవబోతున్నది. ఇప్పటికే ప్రధాని డీప్ ఫేక్ లాంటి సమస్యలను బహిరంగంగానే లేవనెత్తారు. ఇలాంటి సమస్యలకు పరిష్కారం ఎలా ఉండాలన్నది డిక్లరేషన్‌లో చర్చకు రానున్నది. ఇక ఏఐ కేవలం అభివృద్ధి చెందిన దేశాలకు మాత్రమే పరిమితం కాకు డదని.. ఆఫ్రికా వంటి పేద దేశాలకు కూడా అందేలా చూడాలని పిలుపు ఇవ్వనున్నారు.. మొత్తంగా ఏఐకి భారత్ క్యాపిటల్ అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అంతిమంగా భారత్ ఇప్పుడు కేవలం ఒక మార్కెట్ మాత్రమే కాదు.. ఏఐ ప్రపంచానికి మార్గదర్శి లేదా దిక్సూచిగా మారబోతోంది. భారత్ ఏఐ హబ్‌గా మారడానికి ఉన్న అవకాశాలు మరే దేశానికీ లేవన్నది వాస్తవం. దీనికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయి. డేటా వైవిధ్యం.. భారత్‌లోని భాషలు, సంస్కృతులు, భౌగోళిక పరిస్థితులు ఏఐ అల్గారిథమ్స్ శిక్షణకు అద్భుతమైన ముడిసరుకు.. ఇక్కడ ఒక ఏఐ మోడల్ సక్సెస్ అయిందంటే, అది ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా పనిచేయగలదని అంతర్జాతీయంగా పేరొందిన టెక్ కంపెనీలు నమ్ముతున్నాయి. అందుకే అమెరికాలోనే ఉచితంగా ఇవ్వని ఏఐ అత్యాధునిక మోడళ్లను ఇక్కడ ఉచితంగా అందజేస్తున్నాయి. ఇక డెమోగ్రాఫిక్ డివిడెండ్.. ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభాతోపాటు ఇంగ్లిష్ మాట్లాడే సాంకేతిక నిపుణులు భారత్ సొంతం. ఇది అంతర్జాతీయ సంస్థలను అయస్కాంతంలా ఆకర్షిస్తున్నది. దీంతో పాటు ప్రధానమైన మరో అంశం డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్.. యూపీఐ లాంటి వ్యవస్థల ద్వారా సామాన్యుడిని డిజిటల్ పరిధిలోకి తెచ్చిన అనుభవం భారత్‌కు ఉంది. ఇప్పుడు అదే స్ఫూర్తితో 'ఇండియా ఏఐ మిషన్' సాగుతున్నది. కొన్నేళ్ల క్రితమే భారత ప్రభుత్వం ఒక నిబంధన తెచ్చింది. 'భారతీయుల డేటా (ముఖ్యంగా బ్యాంకింగ్, వ్యక్తిగత వివరాలు) భారత గడ్డపై ఉన్న సర్వర్లలోనే ఉండాలి.' దీంతో గతంలో అమెరికా లేదా సింగపూర్‌లో సర్వర్లు పెట్టుకున్న గూగుల్, ఫేస్‌బుక్, అమెజాన్ వంటి సంస్థలు తప్పనిసరిగా భారత్‌లో డేటా సెంటర్లు నిర్మించా ల్సి వచ్చింది. ఇది ఒక ముందస్తు 'మాస్టర్ ప్లాన్'. అందుకోసమే ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వం డేటా సెంటర్ల కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. విదేశీ క్లౌడ్ కంపెనీలు భారత్‌లో డేటా సెంటర్లు పెట్టి ఇక్కడి నుండి ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తే, వారికి 2047 వరకు పన్ను మినహాయింపులు ప్రకటించింది. డేటా సెంటర్లను 'మౌలిక సదుపాయాల' జాబితాలో చేర్చడం వల్ల వీరికి తక్కువ వడ్డీకే రుణాలు దొరుకుతున్నాయి. మైక్రోసాఫ్ట్ సంస్థ హైదరాబాద్, ముంబై, పుణె ప్రాంతాల్లో సుమారు 21.5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నది. విశాఖపట్నంలో గూగుల్ తన మొదటి పూర్తిస్థాయి 'ఏఐ హబ్'ను ఏర్పాటు చేయడానికి 15 బిలియన్ డాలర్లు కేటాయించింది. రిలయన్స్, అదానీ వంటి స్వదేశీ దిగ్గజాలు కూడా గిగావాట్ స్థాయి డేటా సెంటర్లను గుజరాత్, మహారాష్ట్ర తోపాటు ఆంధ్ర ప్రదేశ్‌లో నిర్మిస్తున్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో డేటా సెంటర్ నిర్వహణ ఖర్చు (ముఖ్యంగా లేబర్, కన్స్ట్రక్షన్) చాలా తక్కువ. భారత్ సౌర విద్యుత్ రంగంలో దూసుకుపోతున్నది. డేటా సెంటర్లకు కావలసిన భారీ విద్యుత్తును గ్రీన్ ఎనర్జీ ద్వారా అందించడం వల్ల అంతర్జాతీయ కంపెనీలకు తమ 'కార్బన్ ఫుట్‌ప్రింట్' తగ్గించుకునే అవకాశం దొరుకు తోంది. 'డేటా ఇస్ ద న్యూ ఆయిల్' అని మనందరికీ తెలుసు.. ఆ చమురును నిల్వ చేసే 'ట్యాంకర్లే' ఈ డేటా సెంటర్లు.. భారత్ ఇప్పుడు ప్రపంచానికి డిజిటల్ గిడ్డంగిగా మారబోతున్నది. ఏఐ వల్ల కలిగే లాభాల కంటే, దాని మిస్ యూజ్ గురించిన ఆందోళనలే ఎక్కువ. అందుకే నియమ నిబంధనల విషయంలో భారత్ కఠినంగా వ్యవహరించనున్నది. భారతీయ వినియోగదారుల డేటా భారత గడ్డపైనే ఉండాలి. విదేశీ సంస్థలు మన డేటాను 'టెస్టింగ్ ల్యాబ్'గా వాడుకోవచ్చు కానీ, దానిని మనకు వ్యతిరేకంగా వాడకుండా చూడాలి. జర్నలిజం రంగంలో ఏఐ వల్ల తప్పుడు వార్తలు వ్యాపించే ప్రమాదం ఉంది. దీనిని అరి కట్టేలా ఏఐ కంటెంట్‌కు 'డిజిటల్ వాటర్‌మార్క్' తప్పనిసరి చేసే దిశగా చట్టాలు రాబోతున్నాయి. ముఖ్యంగా బ్యాం కింగ్, వైద్యం వంటి రంగాల్లో ఏఐ వాడకంపై స్పష్టమైన గైడ్‌లైన్స్ అవసరం. అంతేకాకుండా కొన్ని దశాబ్దాల కిందట భారతదేశం మెడికల్ డ్రగ్ ట్రయల్స్‌కు బలైంది.. గతంలో జరిగిన 'డ్రగ్ ట్రయల్స్' చేదు జ్ఞాపకాలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పుడు జరుగుతున్న 'డేటా ట్రయల్స్' విషయంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నది. ప్రజలు సమాచారాన్ని పంచుకోవడానికి సిద్ధం గా ఉన్నప్పటికీ, ఆ సమాచారం వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.. డేటా సెంటర్లు సహా ఇతర వ్యవస్థల ఏర్పాటుకు ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఎన్ని రాయితీలు ఇచ్చినా డేటా దుర్వినియోగం కాకుండా కఠినంగా వ్యవహరించాల్సి ఉన్నది.

# ఎగువ సభలోనూ... కమలమే

దేశంలో 12 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ బలం ఏటేటా పెరుగుతోంది. అయితే రాజ్యసభలో ఇప్పటికీ బీజేపీకి సొంతంగా పూర్తిస్థాయి బలం లేదు. దీంతో మిత్రపక్షాల మద్దతుతో బిల్లులు పాస్ చేయించుకుంటోంది. అయితే ఈ ఏడాది చివరి నాటికి బీజేపీ పూర్తిస్థాయి బలం సాధించే అవకాశం ఉంది. ఇదే సమయంలో మార్చి 31 నాటికి రాజ్యసభ నుంచి మూడు ప్రాంతీయ పార్టీలు ప్రాతినిధ్యం కోల్పోనున్నాయి. మరో నాలుగైదేళ్లు మళ్లీ అడుగుపెట్టే అవకాశం కూడా లేదు.మార్చి 31 వరకు 37 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి, ఇందులో మహారాష్ట్ర (7), తమిళనాడు (6), బిహార్ (5), పశ్చిమబెంగాల్ (5), ఒడిశా (4), అస్సాం (3), తెలంగాణ--ఛత్తీస్‌గఢ్--హర్యాణ (పోలు 2), హిమాచల్ ప్రదేశ్ (1) రాష్ట్రాలు కీలకం. తెలంగాణలో కాంగ్రెస్ 2, హిమాచల్‌లో 1 సీటు ఆకలింటుంది, మిగతావి ఎన్డీఏకు దక్కే అవకాశం ఉంది. ఇప్పటికే వైసీపీకి రాజ్యసభలో గట్టి ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. గతంలో నలుగురు ఎంపీలు పార్టీకి రాజీనామా చేయడంతో వైసీపీ బలం భారీగా తగ్గింది. ఇప్పుడు ముగ్గురు సభ్యులు పదవీ విరమణ చేయడంతో వైసీపీ రాజ్యసభ బలం నాలుగుకు పడిపోయే పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు ఏపీ నుంచి రాజ్యసభలో ఆధిపత్యం చూపిన వైసీపీకి ఇది గణనీయమైన మార్పుగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఇదే సమయంలో టీడీపీ--జనసేన --బీజేపీ కూటమి కు పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ సీట్లు కూటమికే దక్కే అవకాశాలు దాదాపు ఖరారైనట్లు సమాచారం. అసెంబ్లీలో ఉన్న సంఖ్యాబలం కారణంగా ఈ సీట్లపై కూటమికి పూర్తి ఆధిక్యం ఉంది. దీంతో ఏపీ నుంచి రాజ్యసభలో కూటమి బలం ఏడు వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.రాజ్యసభకు కూటమి తరఫున టికెట్లు ఎవరికి దక్కుతాయన్న అంశంపై ఇప్పటికే లోపల పోటీ మొదలైనట్లు తెలుస్తోంది. టీడీపీ , జనసేన , బీజేపీల నుంచి ఆశావహులు ఎక్కువగా ఉండటంతో అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఎవరు పోటీ చేసినా ఎంపీలు మాత్రం కూటమి నుంచే వెళ్లడం ఖాయమని రాజకీయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.జాతీయ స్థాయిలో కూడా పలువురు సీనియర్ నేతలు ఈ ఏడాది రిటైర్ అవుతున్నప్పటికీ, ఏపీ రాజకీయాలపై వాటి ప్రభావం పరిమితంగానే ఉంటుందని అంటున్నారు. అయితే బీజేపీ ఎన్డీయే ) అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఎక్కువగా ఉండటంతో రాజ్యసభలో వారి బలం



పెరిగే అవకాశం ఉంది. దాని ప్రభావం పరోక్షంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపైనా కనిపించే సూచనలు ఉన్నాయి.మొత్తంగా చూస్తే, ఈ ఏడాది రాజ్యసభ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ దిశను కొత్త మలుపు తిప్పే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వైసీపీకి బలం తగ్గడం, కూటమికి ఆధిక్యం పెరగడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణలకు దారి తీస్తుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఆర్‌జేడీ, యూబీటీ, ఎన్‌సీపీ పూర్తిగా రాజ్యసభలో లేకుండా పోతాయి. ఆర్‌జేడీ బిహార్ సీటు, యూబీటీ ప్రియాంక చతుర్వేది, ఎన్‌సీపీ అజిత్ పవార్‌వర్గ సీటు కోల్పోతాయి. ఉపేంద్రగోస్వామి పదవీ ముగింపు తర్వాత బీజేపీతో సంబంధాలు పునరుద్ధరించుకుంటున్నారు,మహారాష్ట్రలో, అధికార మహాయుతి కూటమిలో సీట్ల భాగస్వామ్యం కీలకం అవుతుంది, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన మరియు సునేత్రా పవార్ నేతృత్వంలోని వర్గం మధ్య చర్చలు ఫలితాలను నిర్ణయిస్తాయని భావిస్తున్నారు. బీహార్‌లో, లోక్ జనశక్తి పార్టీ నాయకుడు చిరాగ్ పాశ్వాన్ పెరుగుతున్న ప్రభావం కూడా తుది అంకగణితంలో ఒక అంశంగా మారే అవకాశం ఉంది.ప్రతిపక్షాలకు మహారాష్ట్ర ఒక సవాలుగా ఉంటుంది, శరద్ పవార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలోని ఆయన వర్గం నుండి ఫౌజియా ఖాన్, శివసేన నుండి ప్రియాంక చతుర్వేది, కాంగ్రెస్ నుండి రజనీ పాటిల్ వంటి ప్రముఖ నాయకులు తమను ఎన్నుకుంటారని ఆశిస్తున్నారు. ఒకే ఒక అభ్యర్థికి మాత్రమే గెలిచే అవకాశం ఉంది మరియు ఖచ్చితమైన సీటు కోసం పోటీ తీవ్రంగా ఉంటుంది.ఈసారి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయనని శరద్ పవార్ గతంలో చెప్పినప్పటికీ, ఇప్పుడు ఆయన పోటీ చేయాలని ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఇండియా అలయన్స్ కు రెండో నిరాశ బీహార్ నుంచి ఎదురయ్యే అవకాశం ఉంది, అక్కడ కూడా ఒకే అభ్యర్థి గెలవగలరు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాల దారుణమైన ప్రదర్శన తర్వాత, వారు మరో రెండు స్థానాలను కోల్పోయే అవకాశం ఉంది.మూడు సీట్లు ఖాళీగా ఉన్న అస్సాం మరియు నాలుగు సీట్లకు ఎన్నికలు జరిగే ఒడిశాతో సహా అనేక ఇతర రాష్ట్రాలలో కూడా బిజెపి స్పష్టమైన ఆధిక్యాన్ని కలిగి ఉంది.హర్యానా ఛత్తీస్‌గఢ్‌లలో కూడా ఆ పార్టీ అనుకూలమైన స్థితిలో ఉంది, అక్కడ రెండు స్థానాలు చొప్పున గెలుచుకోనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో, బిజెపి కనీసం ఒక స్థానాన్ని గెలుచుకుంటుందని భావిస్తున్నారు, అయితే తమిళనాడులో ప్రస్తుత బ్యాలెన్స్ మారదు.భారత కూటమికి తమిళనాడు మరియు పశ్చిమ బెంగాల్ నుండి మాత్రమే ఉపశమనం లభిస్తుంది. తమిళనాడులో, వారు గరిష్ట సంఖ్యలో సీట్లు పొందుతారని భావిస్తున్నారు.తమిళనాడులోని ఆరు సీట్లలో నాలుగు డీఎంకేకు, పశ్చిమ బెంగాల్‌లోని ఐదు సీట్లలో నాలుగు తృణమూల్ కాంగ్రెస్‌కు వెళ్తాయి. తెలంగాణలోని రెండు స్థానాలను, ఛత్తీస్‌గఢ్ మరియు హర్యానాలలో ఒక్కొక్క స్థానాన్ని, హిమాచల్ ప్రదేశ్ నుండి ఒకే ఒక స్థానాన్ని కాంగ్రెస్ నిలుపుకుంటుంది.245 మంది సభ్యులున్న ఎగువ సభలో ప్రతిపక్షానికి 79 మంది ఎంపీలు ఉన్నారు -- కాంగ్రెస్ నుండి 27 మంది, తృణమూల్ కాంగ్రెస్ నుండి 12 మంది, డిఎంకె నుండి 10 మంది, ఆర్జెడి నుండి 5 మంది, సమాజ్ వాదీ పార్టీ మరియు సిపిఎం నుండి 4 మంది, మరియు ఇతర ప్రతిపక్ష పార్టీల నుండి ఎంపీలు ఉన్నారు. ప్రస్తుత పరిస్థితిలో, ఇండియా అలయన్స్ నుండి గరిష్టంగా 14 మంది అభ్యర్థులు గెలవగలరు.ఇది మొదటిసారి ప్రధాన విపక్షాలకు 'జీరో ఎంపీలు' స్థితిని తెచ్చిపెడుతుంది.నీరజ్ దాంగి, అభిషేక్ సింగ్వీ, మల్లికార్జున ఖర్గే, దిగ్విజయ్ సింగ్ పదవీలు ముగుస్తున్నాయి. ఎమ్మెల్యే బలం లేకపోవడంతోమళ్లీ ఎంపిక అసాధ్యం. ఖర్గేకు మరో అవకాశం ఉండవచ్చు. కానీ దాంగి రాజస్థాన్ లేదా హిమాచల్ అవకాశాలు మాత్రం అనిశ్చితంగా ఉన్నాయి, ఇది వారి రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది.తమిళనాడులో డీఎంకే, పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ బలం కొనసాగినా, మిగతా రాష్ట్రాల్లో బీజేపీ--మిత్రాలు ఆధిక్యం సాధిస్తాయి. అసెంబ్లీ ఎన్నికలు జరగకపోతే ప్రతిపక్షాలు రాజ్యసభలో బలహీనపడతాయి, ఇది బీజేపీకి చట్టాల ఆమోదంలో స్వేచ్ఛను ఇస్తుంది.

# ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు

**అదిలాబాద్, ఫిబ్రవరి 23:**ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో సోమవారం ఉదయం ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. శ్యాంపూర్ వద్ద ఇరుకు వంతెన వద్ద బస్సు అదుపుతప్పి వాగులో పడింది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి ప్రయాణికులను బస్సు నుంచి బయటకు తీసి 108 కు ఫోన్ చేసి ఉట్నూర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 32మంది ఉన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఆర్టీసీ బస్సు కండక్టర్ చెయ్యి విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. మరో 10 మందికి గాయాలయ్యాయి. ఇరుకు వంతెనలపై ప్రతి ఏడాది ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. ఇదే బ్రిడ్జి వద్ద పదుల సంఖ్యలో వాహనాలు పడినప్పటికీ అధికారులు వెడల్పు వంతెనల ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఉట్నూర్ ఆసిఫాబాద్ రహదారి సైతం గుంతల మయంగా మారి రెండేళ్లుగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇరుకు వంతెనలు ఉట్నూర్ ఆసిఫాబాద్ రహదారి గురించి కథనం ప్రసారం చేసింది. అప్పటికి కొంత మేర అధికారులు గుంతలు పూడ్చారు. కానీ భారీ వర్షాల



కారణంగా మళ్లీ ఎక్కడిక్కడ రహదారులు గుంతల మయంగా మారాయి. ఇరుకు వంతెనలు అలాగే ఉన్నాయి. =ఉదీ శాఖ, ప్రభుత్వం ఇప్పటికైనా ఇరుకు వంతెనలు కూల్చి వెడల్పు వంతెనల ఏర్పాటుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. హైదరాబాద్: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం శ్యామ్పూర్ వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంపై పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే మంత్రి స్పందించి ఆదిలాబాద్ జిల్లా ఆదికాకారులతో మాట్లాడారు. సహాయక చర్యలు, గాయపడిన ప్రయాణికులకు అందిస్తున్న వైద్యంపై ఆరా తీశారు. తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఆదిలాబాద్ జిల్లాలో ఉదయం ఉట్నూరు మండలం శ్యామ్ పూర్ లో అసిఫాబాద్ డిపోకు చెందిన టూ20 9369 ఆర్టీసీ బస్సు బ్రిడ్జి పై నుండి కింద పడడంతో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. ఘటనకు గల కారణాల పై ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెల్లవారుజామున ఇరుకైన శ్యామ్ పూర్ బ్రిడ్జి పై ప్రొటెక్షన్ వాల్ లేకపోవడంతో ఘటన జరిగినట్లు ప్రాథమికంగా వెల్లడించారు.ఘటనపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ ,ఎస్పీ తో పోన్ లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ గాయపడిన క్షతగాతులకు నాణ్యమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటన స్థలంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ ఆర్టీసీ అధికారులు ఆర్ఎం, డీఎంలు పర్యవేక్షిస్తున్నారు.

# బంగారం ధరలకు కారణం అదే

**ముంబై, ఫిబ్రవరి 23:**ప్రపంచంలోని ఆయా దేశాల కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయని, పసిడి ధరల అనూహ్య పెరుగుదలకు ఇదే కారణమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో కలిసి ఏర్పాటు చేసిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేవని అన్నారు. వాటిని ఆర్బీఐ ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని తెలిపారు.బంగారం దిగుమతులపై తాము ఆందోళన చెందడం లేదని, కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగిన స్థాయిలోనే ఉందని వెల్లడించారు. బ్యాంకులు తమ కోర్ వ్యాపారంపై దృష్టి సారించాలని ఆమె సూచించారు. భారత్ వృద్ధి పథంలో పయనిస్తోందని, అందులో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని నిర్మలా సీతారామన్ కోరారు.అమెరికా టారిఫ్ అంశంపై కూడా ఆమె స్పందించారు. వివిధ దేశాలపై డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలను అక్కడి సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ క్రమంలో భారత్ సహా అన్ని దేశాలపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ మార్పుల ప్రభావం భారత్పై ఎలా ఉంటుందని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని సమీక్షిస్తోందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ అంశంపై అప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటు అవుతుందని అన్నారు.



# మా ఇద్దరి మధ్యే పోరాటం...

**చెన్నై, ఫిబ్రవరి 23:**ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్పై తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, నటుడు విజయ్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ఢిల్లీ రాజకీయాలకు సంబంధించినవి కావని, రాష్ట్రంలోని అవినీతి, పాలనకు సంబంధించినవని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు విజయ్, స్టాలిన్ల మధ్య ప్రత్యక్ష పోరాటమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ వెల్లూరు జిల్లా కొల్లమంగళంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో జరిగిన అంతర్గత సమావేశంలో ఆయన మాట్లాడారు."స్పష్టంగా చెప్పాలంటే ఈ ఎన్నికలు విజయ్, స్టాలిన్ల మధ్య యుద్ధం. ఇది తమిళనాడు ప్రజలకు, అవినీతికి మధ్య... ప్రజలకు, లంచగొండితనానికి మధ్య... ప్రజలకు, డీఎంకే ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న యుద్ధం" అని విజయ్ అన్నారు. ఓటు తమ హక్కు అని, దానిని ఎవరూ కొనలేరని ఆయన స్పష్టం చేశారు.తమిళనాడు రాజకీయ పరిస్థితిని వివరిస్తూ ఆయన ఓ జల్లికట్టు ఎద్దు కథను ఉదాహరణగా చెప్పారు. "ఆ కథలో ఎద్దు తమిళనాడు రాజకీయ పరిస్థితికి ప్రతీక. దానితో పోరాడే అబ్బాయి కేవలం నేను కాదు, మనమందరం. మార్పు కోసం ప్రజలు ఆకలితో ఉన్నప్పుడు వారికి పరిష్కారాలు కావాలి కానీ భయం కాదు" అని వివరించారు.నెలవారీ కరెంట్ బిల్లుల హామీ ఏమైందని విజయ్ డీఎంకే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శాంతిభద్రతలు, మహిళల భద్రత, కొండ గ్రామాల్లో బస్సు సౌకర్యాల కొరత, వైద్య సదుపాయాలు లేకపోవడం వంటి అంశాలను కూడా ఆయన ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో అమ్మాయిలు, అబ్బాయిల భద్రతకు తొలి ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.రాజకీయాల్లోకి రాకముందు, వచ్చిన తర్వాత తమ ఆస్తుల వివరాలను నేతలు ప్రకటించాలని ఆయన సవాల్ విసిరారు. తనను 'స్నేహితుడు' అని స్టాలిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ... "నేనే మీ స్నేహితుడినైతే వివాదాల్లోకి నా పేరు ఎందుకు లాగుతున్నారు?" అని ప్రశ్నించారు. అవినీతిని వ్యతిరేకిస్తున్నందుకే అందరూ తనను టార్గెట్ చేస్తున్నారని, ప్రతి పోలింగ్ బూత్ విజయం సాధించే బూత్గా మారాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి క్యూఆర్ కోడ్ పాసులు ఉన్న 4,900 మందిని మాత్రమే అనుమతించారు.

వార్తాతరంగాలు మంగళవారం 24 ఫిబ్రవరి 2026

# కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి అస్వస్థత



**కామారెడ్డి, ఫిబ్రవరి 23:** కామారెడ్డి ఎమ్మెల్యే కె.వెంకట రమణారెడ్డి ఈ రోజు (సోమవారం) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత రెండు మూడు రోజులుగా కామారెడ్డిలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాల ఒత్తిడి నేపథ్యంలో ఆయన జ్వరంతో బాధపడుతున్నారు. ప్రస్తుతం ఆయన పోలీసుల బందోబస్తు నడుమ గృహ నిర్భంధంలో ఉండగా.. డాక్టర్లు ఆయన ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షలు చేశారు.కామారెడ్డి నియోజకవర్గంలో భూ వివాదానికి సంబంధించి జరుగుతున్న గొడవ.. సవాళ్లు, ప్రతి సవాళ్లకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే ఆరోగ్యంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు. మరికొన్ని రోజుల పాటు ఆయనకు విశ్రాంతి అవసరమని సూచించారు.

# చిత్రహింసలు పెడుతున్నాడు

## బీఆర్ఎస్ కౌన్సిలర్ భార్య ఆరోపణ

**తాండూరు:**వికారాబాద్ జిల్లా తాండూర్ ఒకవైపు రాజకీయాల్లో కీలక పదవిలో ఉంటూ, మరోవైపు ఇంట్లో భార్యను చిత్రహింసలకు గురిచేస్తున్న 7వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఇర్షాద్ అసలు రూపం బయటపడింది. తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆయన భార్య అతీయ మీడియా సాక్షిగా కన్నీటి పర్యంతమయ్యారు. తనకు, తన సోదరులకు తన భర్త ఇర్షాద్ నుంచి ప్రాణహాని ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లయిన మూడు నెలల నుంచే ఇర్షాద్ తనను వేధించడం మొదలుపెట్టారని ఆమె పేర్కొన్నారు. ఏ చిన్న కారణం దొరికినా క్రూరంగా కొట్టేవాడని, పశువుకన్నా హీనంగా చూసేవాడని వాపోయారు. నన్ను చిత్రహింసలకు గురిచేస్తూ నరకం చూపించాడు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇంత నీచంగా ప్రవర్తిస్తారని అనుకోలేదు అని ఆమె ఆరోపించారు.ఇర్షాద్ ఒక యువతితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, మరో యువతీతో రహస్యంగా రెండో వివాహం కూడా చేసుకున్నాడని అతీయ సంచలన విషయాన్ని బయటపెట్టారు. ఈ రెండో పెళ్లి విషయం బయటకు తెలిస్తే చంపేస్తానని తనను కత్తితో బెదిరించాడని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రోజు కూడా తనపై దాడి చేసి భయపెట్టాడని, ప్రాణభయంతోనే తన సోదరులకు సమాచారం అందించానని వివరించారు. తప్పు తన దగ్గర పెట్టుకుని ఇర్షాద్ కావాలనే రాజకీయం అంటూ తప్పుదోవ పట్టిస్తున్నాడు. తన అక్రమ సంబంధాలను ప్రశ్నించినందుకే నాపై కక్ష గట్టాడని, గతంలో కూడా నా సోదరులను చంపేస్తానని, తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరించాడు అని అతీయ తెలిపారు.ప్రస్తుతం ఈ ఉదంతం రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. ఒక ప్రజాప్రతినిధి తన భార్యపైనే ఇలాంటి దాడులకు పాల్పడటంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తక్షణమే స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకుంటున్నారు...


# కుమ్మేరా జాతరలో అమానుష ఘటనపై డీజీపీకి ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి



**నాగర్ కర్నూల్:** కుమ్మేరా జాతర లో అమానుష ఘటనపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలోకి వెళ్లి డీజీపీ శివధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ అగ్రకులానికి చెందిన నాయకుడు రజక కులానికి చెందిన రెండు నెలల పసికందును తన్ని చంపినా వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిజాలు వెలికితీయాలని , బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్, ఉపేందర్ చారి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాలరాజు యాదవ్, నేతలు స్వామి యాదవ్ ,రాజు తదితరులున్నారు.

# బీసీలకు 80శాతం సబ్సిడీతో 20లక్షల రుణమివ్వాలి

## ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



**బర్కత్‌పుర, ఫిబ్రవరి :** బీసీ కార్పొరేషన్ ద్వారా ఒక్కో బీసీ కుటుంబానికి 80శాతం సబ్సిడీతో రూ.20లక్షల రుణాలు ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 23న జరిగే క్యాబినెట్ సమావేశంలో రుణాలపై నిర్ణయం తీసుకోవాలని, వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. బీసీ కార్పొరేషన్‌కు రూ.13 వేల కోట్లు, 21 బీసీ కులాల ఫెడరేషన్లకు రూ.8 వేల కోట్లు కేటాయించాలన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు రూ.8,500 కోట్లు తక్షణమే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్‌కుమార్ అధ్యక్షతన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పగిళ్ల సతీష్ సమన్వయంతో కోర్‌కమిటీ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా కృష్ణయ్య హాజరై ప్రసంగించారు. వచ్చే బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం రూ.25 వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎంపి రఘునంధన్ రావుకు పాడే కట్టిన ముదిరాజులు

**సంగారెడ్డి:**జిన్నారం మండలం జిన్నారం చౌరస్తా వద్ద మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాడేకట్టి రఘునందన్ రావు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ శవయాత్రతీసి పాడేను ముదిరాజులు కాల్చారు.బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ చేర్మెన్ ఎన్నికల్లో ఎక్స్ ఆఫీషియా ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై ముదిరాజులు ఫైర్ అవుతున్నారు.కాంగ్రెస్ పార్టీనుండి బరిలో ఉన్న ఒక ముదిరాజ్ బిడ్డ నీలంమధు సతీమణి నీలం కవితను ఇస్నాపూర్ మున్సిపల్ చేర్మెన్ అవ్వనివ్వకుండా అడ్డుపడ్డ అగ్రకులానికి చెందిన ఎంపీ రఘునందన్ రావు ఎక్స్ ఆఫీషియా ఓటువేసి నీలంకవిత ను ఓడించడంతో ముదిరాజ్ సంఘం నాయకులు రఘునందన్ రావుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# సత్వర విద్యుత్ సేవలకు వాట్సాప్ చాట్

## సీఎండీ ముషారఫ్ ఫారూఖీ



**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి :** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీజీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మరింత సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. విద్యుత్ సేవలను నేరుగా తమ మొబైల్ ఫోన్ ద్వారానే పొందేలా వాట్సాప్ చాట్ సేవలను ప్రారంభించినట్లు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ వాట్సాప్‌లో 8712441912 నంబర్‌ను సేవ్ చేసుకుని హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్ వివరాలు, విద్యుత్ సరఫరా స్థితి, సమాచారం వంటి వివిధ సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్‌లకు వాట్సాప్ చాట్‌బాట్ చెక్ పెడుతుందన్నారు సీఎండీ. విద్యుత్ సరఫరాలో ఫిర్యాదుల నమోదుతో పాటు బిల్లు జారీచేయకపోయినా, ఆన్‌లైన్ బిల్లు చెల్లించాక ఆ సమాచారం అప్డేట్ కాకపోయినా, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏవైనా సమస్యలు తలెత్తినా, విద్యుత్ లైన్లకు చెట్లకొమ్మలు తగిలినా, విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నా.. ఇలా పలురకాల ఫిర్యాదులను వాట్సాప్ చాట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

# అటా..ఇటా..? కారా...హస్తమా.. ?

## సందిగ్దంలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం....



**సంగారెడ్డి:**బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కారు దిగి హస్తం గూటికి చేరిన విషయం తెలిసిందే. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్ రెడ్డి పేరుతో ఉన్న క్రషర్ల వద్ద తనిఖీలు చేయడం, ఈడీ దాడులు జరగడం, ఆ పై మధుసూదన్ రెడ్డి అరెస్టు, రూ. 300 కోట్ల మేర క్రషింగ్ లో అక్రమ మైనింగ్ జరిగిందని అధికారులు గుర్తించడం ఈ వరుస వివాదాలతో మహిపాల్ రెడ్డి అప్పట్లో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. తన సోదరుడు మధుసూదన్ రెడ్డిమనోవేదనకు గురై కన్నీళ్లు పెట్టుకున్న సందర్భం కూడా లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఏనాడూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాలు లేవని కనీసం ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ వచ్చినా వెళ్లకుండా నిమ్మకుండిపోయారు. ఇదే క్రమంలో పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినా ఏనాడు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులను దూరం పెడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోని పెట్టకుండా మాజీ సీఎం కేసీఆర్ ఫోటోని ఎందుకు పెట్టారని ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోని ఏర్పాటు చేసి కార్యాలయంలోని ఫర్నిచర్ ను ధ్వంసం చేయడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ ప్రారంభమైంది. మరోవైపు పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కేసు వేయడంతో ఎక్కడ అనర్హుడిగా తన సభ్యత్వం రద్దు అవుతుందోనని భయంతో తిరిగి బి ఆర్ ఎస్ లో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ధ్వంసం చేసి గలాటా సృష్టించిన కాంగ్రెస్ నాయకుల తీరుకు స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సీఎం ఫోటో పెట్టుకోవడం తన ఇష్టమని మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ఆయన ఫోటో ఉంటే తప్పేమిటని ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. గుమ్మడిదల మండలంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ విషయమై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు ఇవ్వాలని కోరగా తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని చెప్పింది ఎవరని అదొక పార్టీనా మీరు ఒక నాయకులేనా అంటూ దూషించడం పై కాంగ్రెస్ నాయకులు ఖంగు తిన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన ఘటనలతో మనస్థాపానికి గురైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని విశ్వసనీయ సమాచారం. అప్పట్లో జరిగిన అసెంబ్లీలో మాజీ సీఎం కేసీఆర్ ను పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కలవడంతో తిరిగి గులాబీ గూటికి చేరతారా అని ప్రచారం జోరుగా సాగింది.ఇక బీఆర్ఎస్ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ లో నిర్వహించిన రజతోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసిఆర్ సమక్షంలో చేరాలని నిర్ణయించుకున్నప్పటికీ అది కూడా వాయిదా పడింది. కాంగ్రెస్ పార్టీతో అంటి ముట్టనట్టు ఉంటున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కాకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు సమావేశంలో సూచించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఇక బీఆర్ ఎస్ ను విడిచి వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకోమని కేటీఆర్, హరీష్ రావులు స్పష్టం చేశారు. మరి కాంగ్రెస్ , బీ ఆర్ ఎస్ లు వద్దంటే గూడెం మహిపాల్ రెడ్డి భవిదృత్తు ఏమిటనేది ప్రశ్నార్ధకంగా మారింది.

# హైడ్రా పై మండిపడ్డ ఎమ్మెల్యే మాధవరం



**కూకట్ పల్లి:**సున్నం చెరువు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కబ్జాలు చేరాలని ఎమ్మెల్యేకు కాలని అసోసియేషన్ సభ్యులు మాధవరం కృష్ణరావుకు కాలనీ వాసులు పిర్యాదు చేసారు. దాంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,మాజీ కార్పొరేటర్ సభిహ గౌసుద్దిన్ సున్నం చెరువును అభివృధి పనులను పరిశీలించారు.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ సున్నం చెరువులో ఉన్న భూమిని వదిలేసి హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేస్తున్నరని మండిపడ్డారు. ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ పెద్దలు అప్పగించే ధోరణిలో హైడ్రాధికారులు వున్నారు. సర్వేనెంబర్ 30లో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులే 47 లక్షలతో ఫెన్సింగ్ వేశారు. అదే ప్రభుత్వ అధికారులు వేసిన ఫినిషింగ్ను తీసివేసి హైడ్రాధికారులు కాంగ్రెస్ నేతలకు కోట్ల రూపాయల భూములను అప్పగిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు నాయకులు అడిగితే స్పందించట్లేదు హైడ్రా కమిషనర్ రంగనాథ్ . హైదరాబాద్ లోని చెరువులను కుంటలను అభివృద్ధి చేసింది కేసీఆర్ ప్రభుత్వం. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ప్రజలకు తెలవద్దని లైట్లను సైతం వెలగకుంట చేస్తున్నారు అధికారులని ఆరో పించారు.ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ఇబ్బందులు గురి చేయడంమేనా రేవంత్ రెడ్డి సర్కార్ పనితనం. 2017లో ప్రభుత్వ భూమిని రక్షించాలని అధికారులు పెన్సింగ్ వేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు కన్నేసి అధికారులను అడ్డంపెట్టుకొని కబ్జాలు దర్జాగా చేస్తున్నారు. పేదల ఇండ్లను కూల్చివేయడం పెద్దలకు ఆస్తులు కూడబెట్టడమేనా హైడ్రా అధికారుల దౌర్జన్యం. మూసీ నదిపై గాంధీ విగ్రహాన్ని కట్టడం కోసం 498 ఇండ్లను కూల్చేస్తారా...? ప్రభుత్వ భూములు ఉన్న చోట గాంధీ విగ్రహాన్ని నిర్మిస్తే ఏమవుతుంది. సున్నం చెరువులో కాంగ్రెస్ పార్టీ నేతలు కబ్జాలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని పేదలను రోడ్డుపాలు చేయకండి. ప్రభుత్వ భూములను మూడు లక్షల కోట్ల రూపాయలు కాపాడమని చెప్పుకునే హైడ్రా కమిషనర్ రంగనాథ్ , సున్నం చెరువులో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని కూడా చెరువులో కలిపి ఫెన్సింగ్ వేయాలి . కాంగ్రెస్ నేతలు కబ్జాలు చేస్తే దానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ మద్దతు పలికితే బిఆర్ఎస్ పార్టీ సహించదు. హైడ్రా కమిషనర్ స్పందించకపోతే హైకోర్టుకైనా సుప్రీంకోర్టుకైనా వెళ్లి ప్రభుత్వ భూములను కాపాడుతాం ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు.

# పాచిపోయిన తందూరి రోటీలు..

## హోటల్ వద్ద ఉద్రిక్తత

**రామంతాపూర్:**హైదరాబాద్లోని రామంతపూర్ ల్యాండ్ మార్క్ హోటల్లో పాచిపోయిన తందూరి రోటీ వడ్డించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీనిపై ప్రశ్నించిన కస్టమర్ రోజాకు, యజమాని నిర్లక్ష్యంగా సమాధానమివ్వడంతో అర్ధరాత్రి హైడ్రామా చోటుచేసుకుంది. రోటీ తిని అస్వస్థతకు గురయ్యానని, బిర్యానీ కూడా నిల్వదే పెడుతున్నారని ఆమె ఆరోపించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు డిమాండ్ చేశారు.

# కేంద్రంలో బి సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

## కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

చట్టసభల్లో బీసీ బిల్లు వెంటనే ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుమారస్వామి మాట్లాడారు. బీసీల భవితను మార్చే జాతీయ ఉద్యమాన్ని నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా బీసీ వర్గాల న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం జాతీయ స్థాయిలో నేషనల్ ఓబీసీ కార్యవర్గ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ దళ్‌కు రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడిగా నియమితులైన సామాజికవేత్త డి.వి.వి. సత్యనారాయణకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దశాబ్దాలుగా బీసీలను నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏపీకి మేం సహకరిస్తున్నామా?

## నీళ్లపై చౌకబారు ఆరోపణలు చేయొద్దు

## తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచినవారు అలాంటి పనిచేస్తారా?: రేవంత్‌రెడ్డి



**వరంగల్/హైదరాబాద్, ఫిబ్రవరి :** నీళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తోందన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఖండించారు. ప్రజా జీవితంలో ఉండి తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన వారెవరైనా ఆ పని చేస్తారా అని నిలదీశారు. ఏపీ నుంచి వలసవచ్చి ఇక్కడ సెటిలైన వ్యక్తులైనా సహకరిస్తారా అని ప్రశ్నించారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలతో ప్రయోజనం ఉం డదన్నారు. ఆ రాష్ట్రంలోని ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో దేవాదుల ప్రాజెక్టును సందర్శించాక ఆయన విలేకరులతో మాట్లాడారు. గోదావరి జలాలపైనే గాక కృష్ణా జలాలపైనా అనేక అపోహలు కల్పిస్తున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రానికి నీటిని తరలించడానికి తాము సహకరిస్తున్నామని అంటున్నారని తప్పుబట్టారు. 'కృష్ణా జలాలపై శాసనసభలోనే పూర్తి స్థాయి చర్చ చేపట్టాం. బహిరంగ సభలు పెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలివ్వడం వద్దు. ఉమ్మడి రాష్ట్రంలో ఏం జరిగింది.. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ హయాంలో హరీశ్‌రావు మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగింది.. రెండేళ్లుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో చర్చించేందుకు అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నాం. కృష్ణా జలాలకు సంబంధించిన అంశాలపై మొన్నటి సభలో వివరణ ఇచ్చాం. మీ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి మాపై ఆరోపణలు చేయడం సబబు కాదు. మీరు తప్పు చేశారా లేదా అన్నది ప్రజలు గుర్తించారు.. శిక్షించారు. గోదావరి జలాలపై సభలో కూర్చుని చర్చ చేద్దాం. మేం ఏదైనా సవరించుకోవాల్సి ఉంటే అందుకు అభ్యంతరం లేదు' అని స్పష్టం చేశారు. కేసీఆర్ తెలంగాణ సమాజానికి ఉపయోగపడే మంచి పుస్తకాలు చదవాలని, చిన జీయర్‌స్వామి సూక్తులు, మంచి ప్రవచనాలు వినాలని సూచించారు. అంతేతప్ప ప్రజలపై విషం కక్కవద్దని.. తమ వారసత్వ ఆస్తిని ఎవరో కొల్లగొట్టారన్నట్లుగా కడుపులో బాధ పెట్టుకుంటే ఆరోగ్యం దెబ్బతింటుందని రేవంత్ వ్యాఖ్యానించారు.

వార్తాతరంగాలు



# వైసీపీకి తలనొప్పిగా స్లోగన్...




**విజయవాడ, ఫిబ్రవరి 23:**సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం... ఇది సిగరెట్ ప్యాకెట్ పైనే ఉంటుంది. చాలామందిని ఆలోచింపజేస్తుంది కూడా. అయితే సిగరెట్ కు ఎడిక్ట్ అయినవారు మానుకో లేరు కానీ.. ఈ స్లోగన్ చదివిన వారు మాత్రం కాస్త దూరంగానే ఉంటారు. అయితే రాజకీయంగాను ఇప్పుడు అదే స్లోగన్ వినిపిస్తోంది. సాధారణంగా పొలిటికల్ స్లోగన్స్ బలంగా వెళ్తాయి ప్రజల్లోకి. అప్పట్లో జగన్మోహన్ రెడ్డి విషయంలో.. రావాలి జగన్.. కావాలి జగన్ అనే స్లోగన్ బలంగా వెళ్ళింది ప్రజల్లోకి. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు దోహద పడింది. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అనే నినాదం తో ముందుకు వెళ్ళింది తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో. ఘనవిజయం సొంతం చేసుకుంది. పొలిటికల్ స్లోగన్స్ తో పాటు రాజకీయ పార్టీల పాటలు ఇప్పుడు చాలా ప్రభావితం చేస్తున్నాయన్నమాట.మరోవైపు తాజాగా ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఒక పొలిటికల్ స్లోగన్ ను బయటకు తీశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో ఆరోగ్యానికి హానికరం అనే ట్యాగ్ ను జత చేశారు. ఈ రాష్ట్రానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హానికరం అన్న మాట అనేసారు. అది ఇప్పుడు టిడిపి కూటమి శ్రేణుల్లోకి బలంగా వెళ్ళింది. తటస్థులతో పాటు వైసిపి వ్యతిరేకులకు ఎంతగానో ఆకర్షిస్తోంది ఈ నినాదం. వైసిపి హయాంలో.. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి సైకో అని వ్యాఖ్యానించారు. వైసీపీ నుంచి అనుకున్న స్థాయిలో దీనిపై రియాక్షన్ రాలేదు. క్రమేపి ఈ సైకో అనే పదం కూటమి పార్టీల వాడుక అస్త్రంగా మారిపోయింది. సామాన్యులు సైతం సైకో నినాదంతో వైసిపి చర్యలను తప్పుపట్టేవారుజగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్ల పాటు వెనక్కి వెళ్ళిపోయింది అనే మాట కూడా ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరుగున పడేసారన్న విమర్శ ఉంది. అప్పట్లో బీజేపీ నేత పురందేశ్వరి జగన్ చేసిన అప్పులను ప్రస్తావించారు. పెద్ద ఎత్తున విమర్శలు చేయడంతో.. అప్పుల ప్రభుత్వం అన్న నినాదం ప్రజల్లోకి బలంగా వెళ్ళిపోయింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎక్కువగా డ్యామేజ్ చేసేది ఈ స్లోగన్స్. తాజాగా పయ్యావుల కేశవ్ చేసిన.. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే నినాదం కూడా.. ఓ రేంజ్ లో ప్రభావం చూపడం ఖాయం అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# కల్తీ పాలు తాగి నలుగురు మృతి..

## రాజమహేంద్రవరం ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్

**రాజమండ్రి, ఫిబ్రవరి 23:**కల్తీ పాల ప్రభావంతో రాజమహేంద్రవరంలో ప్రజలు చనిపోతున్నారన్న ఘటనపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు వైద్యారోగ్య శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలు, మరణాలకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులందరికీ ఎటువంటి లోటు లేకుండా మెరుగైన వైద్య సహాయం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కల్తీ పాల ఘటనలో మృతుల సంఖ్య నాలుగుకు చేరడం స్థానికంగా కలకలం రేపుతోంది. కల్తీ పాల సరఫరాకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని చంద్రబాబు స్పష్టం చేశారు. బాధితుల కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని అధికారులను సూచించారు. ఘటనకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రాజమహేంద్రవరంలోని లాలాచెరువు చౌడేశ్వరినగర్ ప్రాంతంలో పాలు తాగడంతో కిడ్నీలు ఫెయిలై ప్రాణాలు పోతున్నాయి. ఇదివరకే ఇద్దరు చనిపోగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్లో సోమవారం ఉదయం మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మృతులను రాధాకృష్ణమూర్తి (74), ఎన్. శేషగిరిరావు (72)గా అధికారులు గుర్తించారు. తాజా మరణాలతో కలిపితే మొత్తం నలుగురు వ్యక్తులు కిడ్నీలు ఫెయిలై చనిపోయారని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఇదిరకే భాగిశెట్టి కనకరత్నం, తాడి కృష్ణవేణి అనే ఇద్దరు వృద్ధులు పాలు తాగడంతో కిడ్నీలు ఫెయిలై చనిపోయారని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ 15వ తేదీ తర్వాత నుంచి ఒక్కొక్కరుగా అస్వస్థతకు లోనయ్యారు. వారిలో ఇదివరకే ఇద్దరు చనిపోగా, తాజాగా మరో ఇద్దరు చనిపోవడంతో స్థానికంగా ఆందోళన చెందుతున్నారు. చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 12 మంది వాంతులు, పొట్ట ఉబ్బడం, మూత్రవిసర్జన కాకపోవడం వంటి తీవ్రమైన లక్షణాలతో ఆసుపత్రుల్లో చేరారు. పలు ఆస్పత్రుల్లో చేరి బాధితులు చికిత్స పొందుతున్నారని, కిడ్నీ ఫెయిలై చనిపోయినట్లు కలెక్టర్ తెలిపారు. త్వరలో పూర్తి స్థాయిలో వివరాలు



వెల్లడిస్తామన్నారు. బాధితులలో 60 ఏళ్లు పైబడిన వృద్ధులతో పాటు ఐదు నెలల పసికందు, మూడేళ్ల బాలుడు ఉన్నాడు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. బాధితులందరికీ కోరుకొండ మండలానికి చెందిన గణేష్ అనే వ్యక్తి పాలు పోస్తున్నట్లు అధికారులు గుర్తించారు. శివరాత్రి రోజున పాలు, పెరుగు చేదుగా ఉన్నాయని బాధితులు తెలిపారు. కల్తీ పాలు తాగడమే వారి అనారోగ్యానికి కారణమని బాధితులు చెబుతున్నారు. ఈ క్రమంలో పోలీసులు నిందితుడు గణేష్ను అదుపులోకి తీసుకున్నారు. బాధితుల నుంచి సేకరించిన రక్త, మూత్ర నమూనాలను ఇప్పటికే టాక్సికాలజీ పరీక్షల నిమిత్తం పంపించారు. ఆ నివేదికలు వచ్చిన తరువాతే కిడ్నీలు ఫెయిల్ కావడానికి, వారి మరణాలకు ఆ పాలు కారణమా లేదా వేరే కారణాలు ఉన్నాయా అనేది తేలనుంది.

**అసలేం జరిగిందంటే...**

రాజమండ్రిలోని లాలాచెరువు ప్రాంతంలో ఒకేసారి పలువురు తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రి పాలవ్వడం తీవ్ర కలకలం రేపుతోంది.. బాధితులకు కిడ్నీలు పాడైనట్లు తెలుస్తోంది.. దీనంతటకి కల్తీపాలే కారణమన్న అనుమానాలు బాధితులు వ్యక్తం చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా కేంద్రం అయిన రాజమహేంద్రవరంలో ఒకేసారి అనేక మంది అనారోగ్యం పాలవుతున్నారు.రాజానగరం మండలం లాలా చెరువు ప్రాంతంలో బాధితులు ఎక్కువగా ఉండగా వారిలో చాలా మంది ఇప్పటికే అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. ఈ విషయం ఆదివారం వెలుగులోకి రావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది.. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక అధికార యంత్రాంగం దీనిపై చర్యలు చేపట్టింది.. స్థానిక అధికారులు బాధితుల నుంచి వివరాలు సేకరించి చాలా మంది అనరోగ్యం పాలవ్వడం వెనుక కారణాలపై విచారణ చేపట్టారు.. స్థానిక చౌడేశ్వర నగర్, దివాన్ చెరువు లోని స్వరూప్ నగర్ లో బాధితులు అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. వారిలో కొందరికి కిడ్నీలు పాడైనట్లు తెలుస్తోంది. రాజమండ్రి లోని లాలాచెరువు ప్రాంతంలో ఒకేసారి 14 మందికి పైగా అనారోగ్యం పాలవ్వగా వారిలో కొందరు ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేరినట్లు తెలుస్తోంది.. వీరంతా కిడ్నీ సంబందిత సమస్యతోనే సతమతమవుతున్నట్లు ఆ ఆసుపత్రి వైద్యులు రక్త పరీక్షల ద్వారా నిర్ధారించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.. ఇదిలా ఉంటే కడ్నీ సంబంధిత సమస్యతోనే రెండు రోజుల క్రితం బాసెట్టి కనకదుర్గ (76) మృతి చెందిందని కుటుంబికులు తెలిపారు. ఇదిలా ఉంటే ఇదే సమస్యతో మరో వృద్ధురాలు తాడి కృష్ణవేణి మృతిచెందిందని తెలుస్తోండగా ఈమె కాకినాడలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందంతో ఒక్కసారిగా స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.లాలాచెరువు సమీప ప్రాంతాల్లో పలువురు అనారోగ్యానికి గురికావడంపై అధికారులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ఇంటింటా సర్వే చేపట్టారు.. అయితే దీనిపై బాధిత కుటుంబికులు వారు రోజూ పోయించుకునే పాలుపై అనుమానం వ్యక్తం చేశారు. కోరుకొండ ప్రాంతం నుంచి గణేష్ అనే వ్యక్తి ప్రతీరోజూ మోటారు సైకిల్పై పాలు తెచ్చి అమ్ముతాడని, గత సోమవారం నుంచి ఈ పాలు తాగిన వారిలో ఎక్కువ మంది వృద్ధులు తీవ్ర అనారోగ్యం పాలయ్యారని స్థానికులు చెబుతున్నారు. ఈ పాలు తాగిన వారిలో కొంత మందికి అకస్మాత్తుగా కిడ్నీలు ఫెయిల్ అయ్యి ఆసుపత్రి పాలయ్యారని వారిలో ఇద్దరు మృతిచెందారని వారి కుటుంబికులు తెలిపారు. రాజమహేంద్రవరంలోని లాలాచెరువు, చౌడేశ్వరినగర్, స్వరూప నగర్ ప్రాంతంలో అకస్మాత్తుగా అనారోగ్యంపాలవ్వడం వెనుక కల్తీ పాలే కారణమని ప్రాథమికంగా బాధితుల ద్వారా వివరాలు సేకరించిన అధికారులు ఆదిశగా విచారణ చేపట్టారు.. ఇద్దరు మృతికి, అనేక మంది అనారోగ్యం పాలవ్వడం కు కారణంగా భావిస్తున్న పాలు శాంపిల్స్ను సేకరించి ల్యాబ్కు పంపించారు.. ప్రస్తుతం కల్తీ పాలుపై దర్యాప్తు జరుగుతుండగా కోరుకొండ మండలానికి చెందిన గణేష్ అనే పాల వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు..

# జెన్ జీ టీమ్ తయారు చేస్తున్న జనసేన

**కాకినాడ, ఫిబ్రవరి 22:**ఒక్క సీటుతో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి.. చట్టసభల్లోకి అడుగు పెట్టింది జనసేన. ఏకంగా 21 సీట్లతో కింగ్ మేకర్గా కూటమిలో కొనసాగుతోంది. అయితే ఈ ఏడాదిన్నర కాలంగా ప్రభుత్వం, పాలనపైనే ఫోకస్ పెట్టిన జనసేనాని..ఇప్పుడు పార్టీ పటిష్టత కోసం సీరియస్ కాన్సన్ట్రేషన్ చేశారు. గ్రౌండ్ లెవల్లో క్యాడర్ బలోపేతం కోసం ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికంటే మరింత బలపడి టీడీపీ, వైసీపీతో సమానంగా స్ట్రాంగ్ ఫోర్స్గా నిలబడాలన్నది పవన్ వ్యూహంగా కనిపిస్తోంది. ఇంతకాలం పార్టీ బలోపేతంపై పెద్దగా ఫోకస్ చేయని పవన్..ఫ్యూచర్ పాలిటిక్స్ను దృష్టిలో పెట్టుకుని గ్రాస్ రూట్ లెవెల్ నుంచి రాష్ట్ర స్థాయి దాకా జనసేనను పటిష్టం చేయాలని డిసైడ్ అయ్యారట. పవర్లో ఉన్నాం కాబట్టి.. పార్టీని స్ట్రెంథెన్ చేసేందుకు ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట.పవన్ కోసం పనిచేస్తున్న లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. పార్టీకి అంతో ఇంతో క్యాడర్ ఉంది. కానీ సంస్థాగతంగా జనసేనకు బలమైన పునాదులు లేవు. గ్రామ, మండల, జిల్లా కమిటీలు స్ట్రాంగ్గా లేని పరిస్థితి. పైగా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై.. వైసీపీ, టీడీపీ వెంట నడుస్తున్నట్లుగా జనసేనకు బ్యాక్ బోన్గా నిలుస్తున్న ఫిక్స్డ్ ఓటర్లు కూడా లేరు. ఇప్పటికే ఓటర్లుగా ఉన్న వారిలో మెజార్టీ ప్రజలు పార్టీల వారీగా విడిపోయిన పరిస్థితి. ఏ పార్టీకి సంబంధం లేని వారు పరిస్థితులను బట్టి..ఓసారి వైసీపీకి, మరోసారి టీడీపీకి మద్దతు తెలుపుతుంటారు. అయితే జనసేనకు కూడా వైసీపీ, టీడీపీ లాగా ఒక బలమైన వర్గాన్ని వెన్నుముకగా మార్చుకోవాలన్నది పవన్ ఆలోచన అంటున్నారు. జెన్ జీ సెంట్రిక్గా పాలిటిక్స్ చేస్తూ.. 20, 25 ఏళ్లలోపు వారిని జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులు అయ్యేలా చేయాలనేది పవన్ వ్యూహమంటున్నారు.రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే పవన్ స్ట్రాటజీ సిద్ధం చేస్తున్నారట. పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని, జెన్ జీ ఆలోచనలను అర్థం



చేసుకోవాలని లీడర్లకు నొక్కి చెప్తున్నారట పవన్. కూటమితో సమన్వయం, యువత ఆకాంక్షలు, ప్రజలతో సన్నిహిత సంబంధాలతో జనసేన మరోసారి ప్రభంజనం సృష్టించేలా పవన్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారట. ప్రత్యేకంగా జెన్ జీ తరం సరికొత్తగా ఆలోచిస్తోందని..వారిని పార్టీకి దగ్గర చేయాలనేది సేనాని ఆలోచనగా చెబుతున్నారు.జెన్ జీ అన్నది ఇప్పుడు వరల్డ్ వైడ్గా హాట్ టాపిక్గా ఉంది. పలు దేశాల్లో ప్రభుత్వాల తీరు నిరసిస్తూ తిరుగుబావుటా ఎగరవేస్తూ జెన్ జీ సత్తా చాటుతోంది. యువ కెరటాలై కన్నెర్ర చేస్తూ ప్రభుత్వాలకు వణకు పుట్టిస్తున్నారు. ఈ మధ్య దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు జెన్ జీ గురించే ఎక్కువగా మాట్లాడుతున్నాయి. దేశంలోని జెన్ జీ నిర్మాణాత్మకమైనదని ఇటీవలే ప్రధాని మోదీ కూడా కామెంట్స్ చేశారు. 1997 నుంచి 2012 మధ్య జన్మించిన జనరేషన్ను జెన్ జీగా పిలుస్తారు. సోషల్ మీడియా వేదికల ద్వారా రూపుదిద్దుకున్న మొదటి నిజమైన డిజిటల్ తరంగా చెబుతారు. అలాంటి జెన్ జీలను తమ వైపునకు తిప్పుకోవాలనేది జనసేన ప్రత్యేక కార్యాచరణగా ఉంది.ఏపీ రాజకీయాల్లో..అయితే టీడీపీ లేకపోతే వైసీపీ అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఏపీలో థర్డ్ ఫోర్స్గా జనసేన దూసుకుని రావడానికి ఇదే సరైన సమయమని..అందుకు యువతను ఆయుధంగా మల్చుకోవాలనేది పవన్ ప్లాన్గా చెబుతున్నారు. టీడీపీకి ఎప్పటి నుంచో బలమైన క్యాడర్ గ్రౌండ్ లెవల్ వరకు ఉంది. విపక్షంలో ఉన్న వైసీపీకి కూడా చెప్పుకోదగ్గ బలమే ఉంది. అయితే ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లలో ఉన్న స్తబ్దతను తమ పార్టీ ఎదుగుదలకు అనువుగా మార్చుకోవాలని జనసేన చూస్తోందట. 2029 ఎన్నికల నాటికి ఏపీలో మూడో అతి పెద్ద పొలిటికల్ ఫోర్స్గా నిలబడాలనే ప్లాన్తో జెన్ జీకి ఆకర్షించేలా పావులు కదుపుతున్నారట. అంతకంటే ముందే లోకల్ బాడీ ఎన్నికల్లో తన సత్తాను చాటితే..వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేలను గెలిపించుకోవడం ఈజీ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారట.స్థానిక సంస్థల్లో, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యువతకు అవకాశం ఇచ్చి రోల్ మోడల్గా నిలవాలన్నది జనసేన ప్లాన్ అంటున్నారు. 20, 25 ఏళ్లలోపు యువకులను తమ పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షిస్తే..తమకు సాలిడ్ ఓట్ బ్యాంకు ఉండటమే కాదు..పార్టీకి బలమైన పునాదులు పడుతాయని భావిస్తున్నారట. భవిష్యత్ అంతా యువతే కాబట్టి..పైగా జెన్ జీ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసేలా..జెన్ జీల సెంట్రిక్గా ఫ్యూచర్ ప్లాన్లు తయారు చేస్తున్నారట.ఓవైపు వైసీపీ వీక్ అయిన చోట తాము ఆల్టర్నేట్గా బలపడాలనే స్కెచ్తో పాటు..మిగతా పార్టీలతో సమానంగా తమకు డెడికేటెడ్ ఓటు బ్యాంకును తయారు చేసుకునే స్కెచ్ వేస్తున్నారట. జనసేన ప్రజల కోసం పనిచేస్తుందని..ఆ పార్టీలోకి వెళ్తేనే రాజకీయ అవకాశాలు దక్కుతాయని యువతకు నమ్మకం కలిగించేలా సరికొత్త మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. జెన్ జీస్ను అట్రాక్ట్ చేసేలా పవన్ వేస్తున్న వ్యూహాలు ఎంత వరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

## అక్రమ సంబంధం ప్రియుడితో కలిసి భర్తను కడతేర్చిన భార్య

**చేవెళ్ల:**అక్రమ సంబంధం పెట్టుకున్న భార్య ప్రియుడితో కలిసి భర్తను కడతేర్చింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఘటన జరిగింది. నిద్రిస్తుండగా దిండుతో ఊపిరాడకుండా చేసి భర్తను చంపింది. భార్య రాజేశ్వరి, ప్రియుడు శరత్ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. మృతుడి తల్లి ఫిర్యాదుతో వచ్చిన దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది.సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. శంకర్పల్లి మండలం పర్వేద గ్రామానికి చెందిన నారగూడం కృష్ణ (35), జీడిమెట్లకు చెందిన రాజేశ్వరిని 2018లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. చేవెళ్లలోని చంద్రారెడ్డినగర్లో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటున్నారు. ఆరు నెలల క్రితం రాజేశ్వరికి శరత్ అనే యువకుడితో ఇన్స్టాగ్రామ్లో పరిచయం ఏర్పడి, అది వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయంపై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి.ఈ క్రమంలో కృష్ణను అడ్డు తొలగించుకోవాలని రాజేశ్వరి, శరత్ నిర్ణయించుకున్నారు. గురువారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చిన కృష్ణతో రాజేశ్వరి గొడవపడింది. అతను నిద్రలోకి జారుకున్నాక, ప్రియుడు శరత్కు ఫోన్ చేసి పిలిపించింది. ఇద్దరూ కలిసి కృష్ణ కాళ్లు, చేతులు కట్టేసి, ముఖంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేశారు. అనంతరం శరత్ అతని ఛాతీపై బలంగా కొట్టడంతో కృష్ణ మృతి చెందాడు.హత్య తర్వాత ఏమీ తెలియనట్లు నటించిన రాజేశ్వరి, శుక్రవారం ఉదయం తన భర్త పలకడం లేదంటూ ఆసుపత్రికి తీసుకెళ్లింది. అయితే, అప్పటికే కృష్ణ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కృష్ణ మృతిపై అనుమానం వ్యక్తం చేసిన అతని తల్లి అంజమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాజేశ్వరిని విచారించగా అసలు నిజం ఒప్పుకుంది. ఆమె ఇచ్చిన సమాచారంతో ప్రియుడు శరత్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు నిందితులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## పాముకాటు ఘటన అబద్ధం

**తిరుమల:**తిరుమలలో " దర్శన క్యూలైన్ లో మహిళా భక్తురాలికి పాము కాటు" అని వివిధ ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా వాస్తవ దూరమని టీటీడీ తెలియజేస్తోంది.తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాకు చెందిన శరత్ బాబు, మౌనిక అనే దంపతులు ఆదివారం రాత్రి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు.ఈ నేపథ్యంలో ట్యాక్సీలో మ్యూజియం సమీపాన ఉన్న ఆర్.బి.సెంటర్ పార్కింగ్ ఏరియాకు చేరుకోగానే మౌనిక తన పాదాలకు పసుపు రాసుకునేందుకు చీకటిలో పక్కనే ఉన్న స్థలంలోకి వెళ్లింది. ఈ క్రమంలో కాలుపై స్పర్శ తగలడంతో భయభ్రాంతులకు లోనైంది. తన భర్త శరత్ ఆ ప్రాంతాన్ని పరిశీలించగా చిన్న పాము కనిపించింది.వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం అందించడంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే తిరుమలలోని అశ్విని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించే ఎలాంటి పాము కాటు లేదని నిర్ధారించారు. అయినప్పటికీ మహిళా భక్తురాలి ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి పంపించడం జరిగింది. అక్కడ కూడా వైద్యులు పరీక్షలు నిర్వహించి ఎలాంటి సమస్య లేదని నిర్ధారించారు.ఆ పాము కూడా విషపూరితం కాదని విచారణలో తేలింది. సదరు భక్తులు టీటీడీ సిబ్బంది సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈరోజు ఉదయం వారు క్షేమంగా శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది.భక్తులు తమ భద్రత దృష్ట్యా టీటీడీ నిర్దేశించిన ప్రాంతాల నుండి మాత్రమే క్యూలైన్లలోకి వెళ్లాలి గానీ, తిరుమల పరిసరాల్లోని నిషేధిత అటవీ ప్రాంతాల్లో సంచరించకూడదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# రాజకీయాలకు అతీతంగా లోకేశ్...

**విజయవాడ, ఫిబ్రవరి 22:**ప్రస్తుత రాజకీయాల్లో పార్టీల మధ్య వైరం, విమర్శలు సర్వసాధారణం. కానీ, ప్రజాప్రతినిధి అంటే కేవలం తన పార్టీ వారికి మాత్రమే కాదని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచేవాడే నిజమైన నాయకుడని మంత్రి నారా లోకేష్ మరోసారి నిరూపించారు. రాజకీయ రంగులు చూడకుండా, మానవత్వమే పరమావధిగా ఆయన స్పందించిన తీరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వీరాభిమాని, సోషల్ మీడియాలో ఆ పార్టీ తరపున చురుగ్గా ఉండే భాస్కర్ అనే యువకుడి తండ్రి ఇటీవల ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన తండ్రిని కాపాడుకోవడానికి భాస్కర్ తన వద్ద ఉన్న శక్తినంతా ధారపోశాడు. అయితే, వైద్య ఖర్చులు భారమవ్వడంతో ఆందోళన చెందిన అతను, నిస్సహాయ స్థితిలో తన పార్టీ అధినేత వైఎస్ జగన్తో పాటు మంత్రి నారా లోకేష్ను కూడా ట్యాగ్ చేస్తూ ఎక్స్ వేదికగా సాయం కోరాడు.భాస్కర్ ట్వీట్ చూసిన వెంటనే మంత్రి లోకేష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించారు. అతను తనను గతంలో ఎంతగా విమర్శించాడు లేదా ఏ పార్టీకి చెందినవాడు అనే విషయాలను పక్కన పెట్టి, ఒక సాటి మనిషి ప్రాణం కాపాడటమే ముఖ్యం అని భావించారు. "మీ నాన్నగారికి జరిగిన ప్రమాదం గురించి విని బాధపడ్డాను భాస్కర్. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. మా టీమ్ మిమ్మల్ని సంప్రదించి అవసరమైన



సహాయం అందిస్తుంది" అంటూ భరోసా ఇచ్చారు.చెప్పినట్లుగానే లోకేష్ తన వ్యక్తిగత బృందాన్ని రంగంలోకి దింపారు. వెంటనే బాధితుడి కుటుంబాన్ని సంప్రదించి, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. ఒక వైఎస్సార్సీపీ కార్యకర్తకు, టీడీపీ ప్రధాన కార్యదర్శి, మంత్రి స్థాయి వ్యక్తి స్వయంగా ఫోన్ చేయించి సాయం చేయడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది.ఈ ఘటన నారా లోకేష్లోని పరిణతి చెందిన నాయకత్వ లక్షణాలను తెలియజేస్తోంది. ఎన్నికల సమయంలో విమర్శలు ఉండవచ్చు, కానీ కష్టం వచ్చినప్పుడు మాత్రం అందరూ ఒక్కటే అనే సంకేతాన్ని ఆయన ఇచ్చారు. ప్రభుత్వం అనేది అందరిది అని, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉండటమే తమ ప్రాధాన్యత అని ఆయన నిరూపించారు. సోషల్ మీడియాలో దూషణలు చేసుకునే కార్యకర్తలకు, నాయకులు ఒకరికొకరు ఎలా గౌరవించుకుంటారో, ఎలా సాయం చేసుకుంటారో ఈ ఘటన ఒక కనువిప్పులా నిలిచింది.లోకేష్ చేసిన సహాయానికి భాస్కర్ చలించిపోయాడు. "థ్యాంక్యూ నారా లోకేష్ అన్నగారు.. పార్టీ చూడకుండా మా నాన్న గారి పరిస్థితిని చూసి ఒక అన్నలా సహాయం చేయడానికి ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు" అంటూ తిరిగి ట్వీట్ చేశాడు. ఆపద సమయంలో పార్టీ జెండాలు కాదు, మనిషికి మనిషి తోడవ్వడమే ముఖ్యమని అతను కూడా గ్రహించాడు.నారా లోకేష్ చేసిన ఈ చిన్న సాయం ఒక కుటుంబానికి కొండంత అండగా నిలిచింది. పదవులు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ఇలాంటి మానవీయ విలువలే నాయకుడిని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబెడతాయి. రాజకీయాల కంటే మానవత్వం గొప్పదని చాటిచెప్పిన లోకేష్ స్పందన నిజంగా అభినందనీయం. ఈ తరహా రాజకీయ సంస్కృతి రాష్ట్రంలో ఆరోగ్యకరమైన వాతావరణానికి నాంది పలుకుతుందని ఆశించవచ్చు=

వార్తాతరంగాలు
మంగళవారం 24 ఫిబ్రవరి 2026

# రాష్ట్ర స్థాయి పోటీలకు జడ్చర్ల సంస్కార్ విద్యార్థి ప్రశాంత్




**జడ్చర్ల, ఫిబ్రవరి 23 (స్కై న్యూస్)** భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన "వీర్ గాథా 5.0" కార్యక్రమంలో జడ్చర్ల సంస్కార్ పాఠశాల 4వ తరగతి విద్యార్థి జె. ప్రశాంత్ పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శిల్ప తెలిపారు. దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన వీర సైనికుల త్యాగాలు, ధైర్యసాహసాలు మరియు దేశభక్తి భావాలను విద్యార్థుల్లో పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడిందన్నారు. వీరుల గాథను కథగా రాసే ఈ పోటీలో తమ విద్యార్థి ప్రశాంత్ దేశ రక్షణ కొరకై వీరమరణం పొందిన సైనికునిపై రచన చేసి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. కెప్టెన్ అంశుమాన్ సింగ్ గురించిన కథను ఎంపిక చేసుకుని రాసినట్లు వివరించారు. సియాచిన్ గ్లేసియర్‌లో జరిగిన అగ్నిప్రమాద సమయంలో సైనికులు మరియు సైనిక పరికరాలను రక్షించేందుకు చేసిన ధైర్యవంతమైన ప్రయత్నంలో సియాచిన్ గ్లేసియర్ వద్ద కెప్టెన్ అన్షుమాన్ సింగ్ వీరమరణం పొందారు.దేశ రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన ఆయన అసమాన సాహసం, త్యాగానికి గుర్తింపుగా 2024లో ఆయనకు కీర్తి చక్ర పురస్కారం ప్రదానం చేయబడిందనీ, ఈ వృత్తాంతాన్నే తమ విద్యార్థి కథగా మలచుకున్నాడనీ ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిల్ప,యాజమాన్యం రాధిక, సందీప్, తేజశ్రీ, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు ప్రశాంత్ ను అభినందించారు.

# 10వ వార్డు కౌన్సిలర్ నడికుడ శ్రావణికి ఘన సన్మానం

**జమ్రుద్ ఖాన్, సాదిక్ తదితలను సన్మానించిన ఖిల్లా వాసులు**




**రంగారెడ్డి జిల్లా క్రైన్ న్యూస్ ఫిబ్రవరి 23 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని 10వ వార్డు రైతు కాలనీ ఖిలా ప్రాంతం వాసులు అమీర్ జానీ, ఖాజాపాషా, అమేర్, సబియాబి తదితర కాలనీవాసుల ఆధ్వర్యంలో 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ మహిళా కౌన్సిలర్ నడికూడ శ్రావణిని ఘనంగా సన్మానించారు అదేవిధంగా 10వ వార్డు కౌన్సిలర్ నడికుడ శ్రావణి గెలుపులో కీలకపాత్ర పోషించిన స్థానిక నేత జమృత్ ఖాన్ తో పాటు 15వ వార్డు మహిళా కౌన్సిలర్ మారియా బేగం భర్త సాదిక్ ను రైతు కాలనీ లోని ఖిల్లా వాసులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ 10వ వార్డు అభివృద్ధికి తన శక్తి లేకుండా కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో సమస్యలను అధిగమించి అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు.

# హత్య కేసులో కాంగ్రెస్ నేతలపై కేసులు నమోదు చేయాలి....



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (స్కై న్యూస్)** కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న స్వామి జాతరలో కుల వివక్షను చూపుతూ ఆలయానికి వెళ్ళిన బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిపై దాడి చేసి రెండు నెలల చిల్లరిని కాలితో తన్ని హత్య చేసిన కాంగ్రెస్ సర్పంచ్ మరియు అగ్ర నాయకులపై వెంటనే కేసులు నమోదు చేయాలని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు సోమవారం డీజీపి శివధర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం జాతరలో అధికంగా సర్పంచ్ అండదండలతో డబ్బులు వసూలు చేయడానికి ప్రశ్నించిన రజక సామాజిక వర్గానికి చెందిన గణేషుని దాడి చేయడం అడ్డుకునేందుకు వెళ్లిన కుటుంబ సభ్యులను దుర్భసలాడుతూ తన్నడం వల్లే ఆయన రెండు నెలల కూతురు మృతి చెందిందని వివరించారు. నిందితులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్ సిహెచ్ ఉపేందర్ మాజీ ఎంపీపీ రాజు గౌడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి చాకలి ఆనంద్ భరత్ గౌడ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# 21వ వార్డు కౌన్సిలర్ కు సన్మానం



**జోగులాంబ గద్వాల, ఫిబ్రవరి 23(స్కై న్యూస్):**గద్వాల మున్సిపాలిటీలోని 21వ వార్డులో భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందిన పులిపాటి వెంకటేశును జర్నలిస్టులు ముకుందరావు మహేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ శివాలయం అభివృద్ధికి పాటుపడుతున్నానని వచ్చే నెలలో శివాలయం ప్రతిష్ట ప్రారంభోత్సవాలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. వార్డు అభివృద్ధికి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని పులిపాటి వెంకటేష్ తెలిపారు.

# బూర్గుల ఆరోగ్య కేంద్రాన్ని వదలని డాక్టర్

**బదిలీ జరిగి మూడు వారాలు గడుస్తున్నా బేఖాతార్**

**బదిలీ ఆర్డర్లు తీసుకోకుండా డ్యూటీ నిర్వహిస్తున్న డాక్టర్**

**పట్టించుకోని వైద్య ఉన్నతాధికారి**

**బూర్గుల ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం వివాదంలో ముగ్గురుకు బదిలీ**

**ఇద్దరు సిబ్బంది రిలీవ్ డాక్టర్ మాత్రం డోంట్ కేర్**

**సాక్షాత్తు డిఎంఅండ్ హెచ్ఓ ఉత్తర్వుల బేఖాతర్**



**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఫిబ్రవరి 23 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం బూర్గుల ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, సిబ్బంది మధ్య చేలరేగిన వివాదం ఈ వివాదం నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి లలితాదేవి ఒక విచారణ బృందాన్ని నియమించి తదుపరి నివేదిక ఆధారంగా ముగ్గురిపై బదిలీ వేటు వేశారు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాఘవేందర్, అదేవిధంగా సూపర్వైజర్ అమృత, రెండవ ఏఎన్ఎం శ్రీలతలను స్థానచరణం కల్పిస్తూ ఫిబ్రవరి 5వ తేదీన రంగారెడ్డి జిల్లా వైద్యశాఖ అధికారిని లలితా దేవి ఉత్తర్వులు జారీ చేశారు అయితే సూపర్వైజర్ అమృత అదేవిధంగా రెండవ ఏఎన్ఎం శ్రీలత ఇరువురికి బదిలీ ఉత్తర్వులు అందగానే వారు నిబంధనల ప్రకారం రిలీవ్ అయ్యారు వారికి బదిలీ జరిగిన చోట వెళ్లి రిపోర్ట్ చేశారు అయితే డాక్టర్ రాఘవేందర్ మాత్రం సెలవులో వెళు తున్నట్లు సిబ్బందికి చెప్పి వెళ్లిపోయాడు మళ్లీ మూడు రోజుల తర్వాత వచ్చి సెలవు లేదు ఏమి లేదు అని రిజిస్టర్లో సెలవుల స్థానంలో కూడా సంతకాలు పెట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం ప్రస్తుతం బదిలీ ఉత్తరువు ఆర్డర్ తీసుకోకుండా కాలయాపన చేస్తూ తనకేమి పట్టనట్టుగా ఉన్నతాధికారుల ఆర్డర్ బేఖాతర్ చేశారు వాస్తవానికి ఈ అంశం కలెక్టర్ దృష్టిలో కూడా పెట్టారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య అధికారిని ఈ బదిలీ చేశారు అయితే బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వదిలిపెట్టె ప్రసక్తే లేదని డాక్టర్ రాఘవేందర్ తన సిబ్బంది ముందు చెబుతున్నట్లు సమాచారం వదల బొమ్మాలి వదల అన్న చందంగా ఈ డాక్టర్ వ్యవహారం తయారవడంతో స్థానికంగా ఉన్న షాద్ నగర్ పైఅధికారులు కూడా ఏం చేయాలో తెలియక తల పట్టుకుంటున్నట్టు తెలిసింది ఆసుపత్రిలో మహిళా సిబ్బందిపై దురుసుతనంగా వ్యవహరించడం వేధింపులకు దిగడం సిబ్బంది కొంతమంది తమకు జరిగిన వేధింపుల విషయం గోప్యంగా అధికారుల ముందుకు తీసుకువచ్చారు అయినప్పటికీ బాధితులను బదిలీ చేసి బయటికి పంపించారు డాక్టర్ మాత్రం సీటు వదిలి కదలను అంటున్నాడు ఈ విషయమై డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మిని మీడియా వివరణ కోరగా కనుక్కొని తర్వాత వివరణ చెబుతానని చెప్పారు ఇప్పటివరకు మీడియాకు ఆమె వివరణ ఇవ్వకపోవడం గమనర్హం ఎందుకు ఈ డాక్టర్ కు ఇంత వెసులుబాటు స్వేచ్ఛ కల్పించారో ఉన్నతాధికారులకే తెలియాలి అని వైద్య ఆరోగ్యశాఖలో విమర్శలు గుప్పు మంటున్నాయి.

# అర్హత గల జర్నలిస్టులందరికీ పాత పద్ధతిలోనే అక్రిడేషన్లు ఇవ్వాలి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు షాద్ నగర్ టిడబ్ల్యుజేఎఫ్ కమిటీ వినతి**

**అక్రిడేషన్ కార్డుల వ్యవహారాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఫిబ్రవరి 23 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) డివిజన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు జర్నలిస్టుల అక్రిడేషన్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ), సీనియర్ జర్నలిస్టు కస్తూరి రంగనాథ్, రాకేష్, సాయి రెడ్డి, బూరుగుల రమేష్, మల్చలం రమేష్, షకీల్, రియాజ్, జగన్, విష్ణు, రవితేజ, రాకేష్, శివ, ఆవుల రమేష్, సమీ, నరేందర్, భాస్కర్, శ్రావణ్ గౌడ్ తదితరులు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ వినతిపత్రం స్వీకరించి మీడియాతో మాట్లాడారు ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను ఆకలింపు చేసుకొని వారికి తగిన విధంగా గౌరవ మర్యాదలతో వారికి కావలసిన రీతిలో నూతన నిబంధనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు గతంలో మాదిరిగా విచ్చలవిడిగా ఎవరికి పడితే వారికి అర్హత లేని వారికి ఎంతో మందికి కార్డులు మంజూరయ్యాయని జర్నలిస్ట్ సంఘాలు ప్రభుత్వం తీసుకువచ్చాయన్న విషయాన్ని వివరించారు ఇలాంటి సమయంలో ప్రక్షాళన చేపట్టి జర్నలిస్ట్ సంఘాల అనుమతి వారి సూచన సలహాలతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు నూతన నిబంధనల వల్ల ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటిని సవరించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తామని ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపి, డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి తమ సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ప్రభుత్వం జర్నలిస్టులో సంబంధించిన అక్కడ వ్యవహారంలో ఎలాంటి వివాదాలు లేకుండా ఆయా సంఘాలతో మాట్లాడి మీడియా అకాడమీతో చర్చించి అందరికీ అర్హులైన వారికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు అనేక సందర్భాల్లో ముఖ్యమతి రేవంత్ రెడ్డి మీడియా విలువల గురించి ప్రస్తావించారని వాటిని అన్ని జనుల సంఘాలు ఆహ్వానించాయని తప్పకుండా విలువలతో కూడిన ప్రయత్నం చేసి అర్హులైన జర్నలిస్టులకు కార్డులు అందజేయాల్సిన అవసరం ఉందన్నారు అక్రిడేషన్ కార్డులలో నియోజకవర్గస్థాయిలో కోత విధించకుండా హెడ్ క్వార్టర్ల పేర్లు వచ్చే విధంగా కార్డులు ఉండాలని కేవలం మండలాలను పేరు పెట్టడం ఒకటే సరికాదని నియోజకవర్గస్థాయిలో ఉన్న పేర్లను కూడా పట్టణ రూరల్ స్థాయి విలేకరులకు కూడా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.

# మల్కాజ్గిరి సర్కిల్లో అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారి సంగీత అండనా ?

**అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ మల్కాజ్గిరి సర్కిల్**

**అక్రమ నిర్మాణాలకు మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి సంగీత అండతో చెలరేగిపోతున్న నిర్మాణదారులు**

**ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లేలా చేస్తున్న అధికారులపై చర్యలు ఉండవా ?**

**మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో టిపిఎస్ సంగీతం చెప్పింది వింటే అక్రమ నిర్మాణం**





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (స్కై న్యూస్):** మల్కాజ్గిరి కార్పొరేషన్ పరిధిలోని మల్కాజిగిరి సర్కిల్ సాయినాథ్ పురం ప్రధాన రహదారిపై అక్రమ సెల్లార్తో భారీ నిర్మాణం టౌన్ ప్లానింగ్ అధికారి సంగీత అండతో భారీ అక్రమ నిర్మాణాల కు తెరలేపిన భవన నిర్మాణ దారులు పట్టించుకోని ఉన్నతాధికారిలో అంటున్న స్థానికులు. వివరాల్లోకి వెళితే మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని సాయినాధపురం ప్రధాన రహదారి అనుకుని అక్రమ భవనం టౌన్ ప్లానింగ్ అధికారి సంగీత అండతో అక్రమ నిర్మాణం చేస్తున్న నిర్మాణదారులు పట్టించుకోని ఉన్నతాధికారులు అంటున్న స్థానికులు. సాయినాథపురం ప్రధాన రహదారి ఆనుకొని అక్రమంగా సెల్లారు తవ్వకం చేసి భారీ అక్రమ నిర్మాణాలు చేస్తున్న ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు చైన్ మెన్ల సహాయంతో పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టాయని స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు ఎక్కువ సక్రమ నిర్మాణాలు తక్కువ అన్నట్లు వ్యవహరిస్తున్న భవన నిర్మాణదారులు పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు అంటున్నా స్థానిక ప్రజలు. మల్కాజిగిరి సర్కిల్ లో ఒకే టౌన్ ప్లానింగ్ అధికారి ఉండడంతో టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమ ఆస్తులు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతున్నాయని ప్రభుత్వానికి రావలసిన సొమ్మును రాకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ తమ సొంత ఆస్తులను పెంచుకుంటున్నారు తప్ప ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే మార్గాలను నిర్వీర్యం చేస్తూ కోట్లకు పడగలెత్తుతున్న మల్కాజ్గిరి టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోని ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు. ఇప్పటికైనా ఈ అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు చర్యలు ఉంటాయా లేక టౌన్ ప్లానింగ్ అధికారులకు సహకరిస్తారా అన్న విషయంపై వేచి చూడాలి.

# సేవా కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు సన్మానాలు

**లయన్స్ క్లబ్ మాజీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సునీల్ కుమార్**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (స్కై న్యూస్)** లయన్స్ క్లబ్ ద్వారా మాజీ గవర్నర్ సూరంపల్లి రాధాకృష్ణ దంపతులు నిర్వహించిన సేవా కార్యక్రమాలను మరింత ప్రోత్సహించేందుకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సన్మానించినట్లు సన్మాన గ్రహీత మాజీ గవర్నర్ సూరంపల్లి నాగమణి రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు రైల్వే అధికారుల భవనంలో జరిగిన సమావేశంలో మాజీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సునీల్ కుమార్ డిస్టిక్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో సన్మానించినట్లు తెలిపారు. నైన్త్ క్లబ్ అభివృద్ధికి కృషి చేయడం అవసరం ఉన్నచోట లయన్స్ క్లబ్బులకు సహాయ సహకారాలు అందించడం వల్ల తనను సన్మానించినట్లు వివరించారు. రాబోయే రోజులలో కూడా లయన్స్ క్లబ్ చేసే సేవా కార్యక్రమాలను పుస్తకం చేస్తామని అందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో రైస్ గవర్నర్లు సురేష్ జాగ్నని తోపాటు కార్యక్రమాన్ని వివాహకుడు మాజీ రీజన్ చైర్మన్ ఆనంద్ ఘాటు కోఆర్డినేటర్లు యాదయ్య గౌడ్ దేవేందర్ బండారి నాగరాజు తోపాటు కాబినెట్ సభ్యులు రీజియన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీప్రియా డిజిటల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఫిబ్రవరి 23 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో పరిగిరోడ్డు లో నూతనంగా ఏర్పాటు లక్ష్మీ ప్రియా డిజిటల్ 2, బ్యానర్ షాప్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శ్రీ చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అనంతరం యాజమాన్యం రాజేష్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు షాప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డికి శాలువతో సన్మానించి జ్ఞాపిక అందజేసి కృతజ్ఞతలు తెలిపిన రాజేష్ గౌడ్, ఈ కార్యక్రమంలో గుర్రంపల్లి సర్పంచ్ జంగయ్య, తుంపల్లి సర్పంచ్ రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మెర ఘటన పై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23( స్త్రై న్యూస్)** జిల్లాలోని కుమ్మెర గ్రామంలో రజక కుటుంబానికి చెందిన చిన్నారిని బలి తీసుకున్న వారిపై హత్య కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా నైతిక బాధ్యత వహించి ఆ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియో తో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు సోమవారం నాడు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన ప్రజాసంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కుమ్మెరలో మానవత్వం మంట కలిసి పోయిందని కేవలం రజక కులంలో పుట్టినశీ దువల్లనే చంద్రకళ కుటుంబాన్ని దైవదర్శనం చేసుకోకుండా అడ్డుకొని తమ మాటే ఈ గ్రామంలో వేదవాక్కు అని తమకు అడ్డు చెప్పిన వారు ఎంతటి వారైనా ఏ కులం వారైనా మట్టి కొట్టుకుపోవాల్సిందేనని మట్టిలో కలిసిపోవాల్సిందేనని అహంకారంతో నానా బూతులు తిడుతూ గ్రామ సర్పంచి



తుకారామిరెడ్డి అత్యంత నీచంగా క్రూరంగా ప్రవర్తించి ఇంటిల్లి పాదిని బూతులు తిడుతూ పసిపిల్లను చూసైనా వదిలివేయమన్నందుకు ఆ పసిపిల్ల ప్రాణాలు తీసిన ఉంద్యాల శ్రీనివాసరెడ్డి ఉపేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి సతీష్ రెడ్డి లను అరెస్టు చేయకుండా కాలయాప చేస్తున్న పోలీస్ అధికారుల పైన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆరా తీయించి రాష్ట్ర ముఖ్యమంత్రి గానే కాకుండా హోంశాఖ బాధ్యత కూడా నిర్వహిస్తున్నందున తగు విధంగా స్పందించి ఆ చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో పోలీసులు విపరీతంగా ప్రవర్తిస్తున్నారని సూర్యాపేట జిల్లా చిలుకూరులో దళిత యువకుడు కర్ల రాజేశ్ ను లాకప్ డెత్ చేసిన వారిపై ఎలాంటి చర్యలు లేకపోవడం వలనే పోలీసులు పెచ్చు మీరిపోతున్నారు అనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాలని ఆయన కోరారు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ బీసీ కులాలు దైవ దర్శనం చేసుకోకూడదు అని ఏమైనా జీవో తెచ్చారా అని, ఒక సాధారణ సర్పంచికి అంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందని అతని ధైర్యశీ వెనక ఎవరున్నారని... అధికారం ఉన్నదనా లేక అగ్రవర్ణ కులంలో పుట్టాను అనా ఏమి చూసుకుని అతను అంత విచ్చలవిడిగా ప్రవర్తించారని అందుకు సహకరిస్తున్న పోలీసులు పై ప్రభుత్వ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తక్షణమే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కపిలవాయి గోపీచారి, మరియు బాలపీరు ఉన్నారు

## బి జె పి రాష్ట్ర అధ్యక్షుడు అరెస్టుకు నిరసన చెప్పట్టిన భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ శాఖ



**దేవరకద్ర, ఆత్మకూర్ ఫిబ్రవరి 23 (స్త్రై న్యూస్);** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాము. అక్రమ అరెస్ట్ కు నిరసనగా స్థానిక గాంది చౌరస్తా లో నల్ల రిబ్బన్ కట్టుకొని సోమవారం నిరసన వ్యక్తం చేసిన బీజేపీ నాయకులు.బాన్సువాడలో, బైంసా గాయపడిన బీజేపీ కార్యకర్తలను, అలాగే కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ని పరామర్శించడానికి వెళ్లడం తప్పా?దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకునే ధైర్యం లేకుండ ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయడం ఏ రకమైన ప్రజాస్వామ్యం? రాష్ట్రంలో దాడులు చేసిన వారిని కాపాడుతూ, ప్రశ్నించే స్వరాన్ని అణచివేయడం ఏ విధానమో తెలంగాణ ప్రజలు చూస్తున్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో అత్యవసర పరిస్థితులను తలపించే వాతావరణం నెలకొంది.ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు బీజేపీ ఎప్పుడూ ముందుంటుంది అన్నారు.అన్యాయానికి ఎదురు నిలబడటం మా బాధ్యత కార్యకర్తల గౌరవం కోసం పోరాటం కొనసాగుతుంది అన్నారు.నాగర్ కర్నూల్ ఘటన పై వెంటనే న్యాయం చేయాలి రాష్ట్రంలో నిజంగా ప్రజా ప్రభుత్వం ఉంటే నాగర్ కర్నూల్ మండలం లో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని దాడి చేసిన నిర్వాహకులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలి కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ భాద్యత ను విస్మరించి ఆఘటనను దారి మల్లించడానికే బి జె పి రాష్ట్ర నాయకుల అక్రమ అరెస్టులకు పునుకుంది అయింది అన్నారు. చాకలి చంద్రకళ కుటుంబానికి న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ శాఖ డిమాండ్ చేస్తుది అన్నారు.ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ మున్సిపల్ కౌన్సిలర్స్ జిందే జ్యోతి శ్రీనివాసులు, భరత్, మండల అధ్యక్షులు అశోక్ భూపాల్, పట్టణ అధ్యక్షులు మండ్ల సురేష్, జిల్లా నాయకులు కె, ఆనంద్, ఆంజనేయులు ముద్దిరాజ్, సీనియర్ నాయకులు నరేందర్,మండల నాయకులు రాజు, బల్వీర్, బాలకృష్ణ,సమ్మద్, చందు, గుండాల శ్యామ్, బూత్ అధ్యక్షులు రవీంద్ర, శ్యామ్, అంజి, శివశంకర్, రవి, మహేష్, రఘు, శశి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు

**పల్లె ప్రగతికి ప్రాణం పోస్తా**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**రూ. 10 కోట్లతో వివిధ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు**
**మున్సిపాలిటీ విజయంపై సంతోషం**
**సహకరించిన ఓటర్లకు ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు**

**రంగారెడ్డి జిల్లా (స్త్రై న్యూస్) ఫిబ్రవరి 23 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన కొత్త సర్పంచ్ లకు సరికొత్త కానుకగా గ్రామీణ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సమస్యలను తీర్చే విధంగా ఈ నిధులు మంజూరు అయ్యాయని వెల్లడించారు పలు గ్రామాలలో తాగునీటి సమస్యలు, పాఠశాలల మరమ్మత్తులు, కాలువల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, వంతెనల మరమ్మత్తులు, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు వంటి కార్యక్రమాలకు ఈ నిధులను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు ఆయా గ్రామాలలో కలిపి



మొత్తం రూ. 10 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోయినప్పటికీ ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు అదేవిధంగా మున్సిపాలిటీలో కూడా ఓటర్లు దీవించి తమకు అవకాశాన్ని ఇచ్చారని అన్నారు త్వరలో వార్డులవారీగా అభివృద్ధి చేపడుతానని వెల్లడించారు అభివృద్ధి విషయంలో పార్టీల తేడాను చూడను అని ఆయన అన్నారు బిజెపి కౌన్సిలర్ ప్యాట అశోక్ అడిగిన వెంటనే వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు అంగీకరించానని స్పష్టం చేశారు ప్రజల తీర్పును తాము ఎప్పుడూ గౌరవిస్తామన్నారు వారి నిర్ణయం మేరకే ముందుకు నడుస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు ముఖ్యంగా సర్పంచ్ ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ వైపు ఓటర్లు నిలబడి ప్రజల భారీ మద్దతుతో కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేసి విజయం సాధించాలని అదేవిధంగా మీడియా సహకారం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు సంతోషం వ్యక్తం చేశారు ఫరూక్ నగర్ మండలంలో పంచాయతీరాజ్ భవనానికి 25 లక్షలు, సీఎస్కే లో ఏడు సీసీ రోడ్ల నిర్మాణానికి 14 లక్షలు, కొత్తూరు మండలంలో ఇనుముల నర్వ, జేపీ దర్గా మధ్య సిసి రోడ్డు నిర్మాణానికి రెండు లక్షలు, పంచాయతీరాజ్ భవనానికి 25 లక్షలు, ఇనుములనర్వలో ఆరు సిసి రోడ్లకు 12 లక్షలు, కొందుర్గు మండలంలో పిడబ్ల్యుడి రోడ్డు నుంచి రేగడి చిలకమర్రి వరకు రహదారి నిమిత్తం 45 లక్షలు, తంగేళ్లపల్లి నుంచి విశ్వనాథ్పూర్ మీదుగా చిలకమర్రి కి వీటి రోడ్డు నిమిత్తం 2.20 కోట్లు, రేగడి చిలకమర్రి పరిధిలో రెండు రహదారుల నిమిత్తం కోటి రూపాయలు, నందిగామ మండలంలో అంతేనా మరమ్మత్తులు నిమిత్తం 45 లక్షలు, వీర్లపల్లి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిమిత్తం 1.15 కోట్లు, వీర్లపల్లి నుంచి పెట్టి ల్యామినేషన్ వరకు రహదారి నిమిత్తం 3.50 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు మొత్తంగా రూ. 10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు.

## ప్రజావాణికి 64 ఫిర్యాదులు

**జోగులాంబ గద్వాల, ఫిబ్రవరి 23(స్త్రై న్యూస్):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సమాజ అభివృద్ధిలో వీరశైవుల పాత్ర అనిర్వచనీయం

**షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**

**రంగారెడ్డి జిల్లా స్త్రై న్యూస్ ఫిబ్రవరి 23 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో వీరశైవ సమాజం భవనంలో షాద్ నగర్ వీరశైవ సమాజం అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వశీ, కౌన్సిలర్ అగ్గనూర్ విశాల విశ్వం, కొప్పునూరి ప్రవీణ్



దంపతులకు వీరశైవ సమాజం ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమాన్నీనిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బస్వం మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో వీరశైవుల పాత్ర అనిర్వచనీయమని మంచివైపు నిలిచి ప్రజలను మార్గ నిర్దేశకులుగా చేస్తూ సమాజాన్ని చైతన్య పరిచే గొప్ప పాత్ర వీరశైవులదని షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ (బస్వమప్ప) అన్నారు సామాజిక సేవా కార్యక్రమాలలో వీరశైవులది అంతులేని పాత్ర అని అన్నారు షాద్ నగర్ లో అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్ నేతృత్వంలో వీరశైవ సోదరులు అనేక సేవా కార్యక్రమాలు ముందుకు నడిపిస్తున్నారని ఇది ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు ప్రస్తుతం వేరే శైవులు చేసే సంక్షేమ అభివృద్ధి తదితర సామాజిక కార్యక్రమాలలో మున్సిపల్ తరఫున తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు వీరశైవులకు ముగ్గురికి ఈ పట్టణంలో కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి అద్భుతమని పేర్కొన్నారు అదేవిధంగా మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, కౌన్సిలర్ విశాల, మరో కౌన్సిలర్ కొప్పునూరు ప్రవీణ్ లు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన వీరశైవ సమాజానికి అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర నేతలకు కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వీరశైవ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు స్థానిక విరసేవ సమాజ అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్ మాట్లాడుతూ పట్టణంలో వీరశైవులు విజయదుందుభి మోగించారని ఎవరు ఊహించిన విధంగా మూడు స్థానాలను ఎక్కడా ఓడిపోకుండా గెలిపించుకుందామని వారు పేర్కొన్నారు అంది వచ్చిన అవకాశం గా అగనూరు బసవేశ్వర్ కు చైర్మన్ పీఠం లభించడం ఎంతో సంతోషంగా ఉందని ఇది వీరశైవుల విజయమని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం ,మహిళ అధ్యక్షురాలు పట్వారీ వినిత ,శ్రవణ్ కుమార్, సుంకు మల్లేష్, సుంకు స్వరం, ఫణి కుమార్, శివ కుమార్, సంతోష్ , శేఖరప్ప, బస్వరాజ్, లింగం, ఉల్లి శరణయ్య, అభిలాష్, శివ కుమార్, సుంకు కేదర్ నాద్, సుంకు విశ్వం, వీరశం, రేటికల్ రేణుకాంత్, బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప, మల్లి కార్జున్ ,అగ్గనూర్ నందు, రవితేజ, కడియల సాయి కుమార్, రాజేష్, శివ, మల్లికార్జున్, మహిళలు శర్వాణి, మాధవి, పొగాకు శైలజ, మౌనిక,జగదేవి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి నరసింహులు ని వైస్ చైర్మన్ గంజిపేట శంకర్ ని ఘనంగా సన్మానించిన సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు

**జోగులాంబ గద్వాల , ఫిబ్రవరి 23(స్త్రై న్యూస్ ):** గద్వాల పట్టణ పురపాలక సంఘ 15వ చైర్పర్సన్ శ్రీమతి జయలక్ష్మి నరసింహులు కి వైస్ చైర్మన్ గంజిపేట శంకర్ కి సీనియర్ సిటిజన్ ఫోరం తరపున సన్మాన కార్యక్రమం. గద్వాల పట్టణ పురపాలక సంఘమునకు నూతనముగా ఎన్నికైన శ్రీమతి జయలక్ష్మి నరసింహులు మరియు వైస్ చైర్మన్ గంజిపేట శంకర్ మరియు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం అయిన సందర్భంలో జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం హృదయపూర్వకంగా వారిని సన్మానిస్తూ ఈ క్రింద కనబరిచిన పట్టణ అభివృద్ధి పురాతన కట్టడాల విషయంలో మరియు తదితర అంశాలను పరిగణలోనికి తీసుకొని అభివృద్ధి దిశగా వ్యవస్థను చక్కదిద్దుతారని ఆశిస్తూ. ముఖ్యమైన అంశాలు. 1 అన్యాక్రాంతమైన పురాతన మెట్ల బావి మరియు కొత్త బావి ప్రభుత్వ బాలుర పాఠశాల ఎదురుగా ఉన్న దాన్ని యధాతత స్థితికి ఉండేటట్లు చర్యలు తీసుకోగలరు. 2 రాజీవ్ మార్గమునందు గల స్మృతి వనములో



కనీస సౌకర్యాలు. ఐమాక్స్ లైట్లు. నీళ్ల వసతి యోగా సెంటర్ పిల్లల ఆట వస్తువులను త్వరతగతిన పనులు పూర్తి చేయుటకు చర్యలు తీసుకొనుట 3 ప్రభుత్వపరమైన భూములను మరియు స్థలాలను అన్యాక్రాంతం కాకుండా తమ దృష్టికి వచ్చిన వాటికి త్వరగా పరిష్కారం చేయుట. 4 మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఏదైనా సమస్యను తెలియజేయుటకు నెలకు ఒక గ్రీవెన్స్ డే ను ఏర్పాటు చేసే సౌలభ్యం గురించి 5ప్రధాన కూడలిలో ఫ్లెక్సీ సంస్కృతిని విడనాడి రాజుల చరిత్ర కట్టడాలను ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకొనుట 6 పట్టణ పరిశుభ్రత మరియు త్రాగునీరు రోడ్లు యొక్క విషయంలో సంబంధిత మునిసిపల్ అధికారుల సంబంధిత కౌన్సిలర్లతో కలసి మున్సిపల్ చైర్ పర్సన్ గారు ప్రతి వార్డులో నెలకు ఒకసారి సర్వే చేసి సమస్యలు ఉన్నచోట సత్వరమే పరిష్కరించాలని కోరుతున్నాము. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కే మోహన్ రావు ఎం రామన్ గౌడ్ సెక్రెటరీ గారు మేడికొండ పద్మారావు రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎస్ పెద్ద అచ్చన్న గౌడ్ రిటైర్డ్ ఎమ్మార్వో మునెప్ప రెవెన్యూ సెక్రెటరీ రామచంద్రారెడ్డి గోవింద్ రమేష్ గౌడ్ కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకం

**జోగులాంబ గద్వాల, ఫిబ్రవరి 23(స్త్రై న్యూస్):**గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవడానికి సర్పంచులు ముఖ్య పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియన్ లో సోమవారం ఐజ, రాజోలి, అలంపూర్, ఎర్రవల్లి, ఇటిక్యాల, మానవపాడు మండలాల సర్పంచులకు ఐదు రోజులపాటు నిర్వహించు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలో ఉన్న అన్ని అంశాలను నూతనంగా ఎన్నికైన సర్పంచులు తెలుసుకొని అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు గ్రామస్థాయిలో ఉండే వివిధ ప్రభుత్వ శాఖల వ్యవస్థలపై పూర్తి అవగాహన అవసరమన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, విద్య, ఆరోగ్యం, తదితర ప్రధాన విషయాల్లో బాధ్యత వహించే అధికారులు, సిబ్బంది గురించి తెలుసుకొని తమ తమ గ్రామపంచాయతీలలో ఆయా వ్యవస్థలు సక్రమంగా పనిచేసేందుకు సర్పంచులు బాధ్యత వహించాలన్నారు.



ప్రధానంగా పంచాయతీ కార్యదర్శుల విధులు తెలుసుకొని, వారిని సమన్వయం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధిలో ముందుకెళ్లాలన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా సర్పంచులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచులు ప్రతిరోజు పాల్గొని గ్రామ పాలనపై పట్టు సాధించాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 99 మంది సర్పంచులు పాల్గొంటున్న సందర్భంగా సుమారు రెండు లక్షల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సి వస్తున్నందున శిక్షణను పూర్తిస్థాయిలో అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రతి శనివారం ఉదయం 10:00 నుంచి 11:00 గంటల మధ్యన ప్రత్యేకంగా సర్పంచులు తనను కలిసి తమ గ్రామ పంచాయతీలకు సంబంధించిన అభివృద్ధి పై మాట్లాడడానికి అవకాశం కల్పించామన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్న సర్పంచులు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, బెటాలియన్ కమాండెంట్ జయరాజు, నరేందర్ రెడ్డి, డిపిఓ శ్రీకాంత్, డిఎల్ పిఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీవోలు, శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు
మంగళవారం 24 ఫిబ్రవరి 2026

## వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు

**మునిసిపల్ చైర్ పర్సన్ దమయంతి, కమిషనర్ సురేష్ బాబు.**



**దేవరకద్ర ఫిబ్రవరి 23 (స్కై న్యూస్);** దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి సూచన మేరకు మున్సిపాలిటీ చైర్మన్ ఆధ్వర్యంలో సోమవారం దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో రానున్న వేసవికాలంలో తాగునీటి ఏద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికలో భాగంగా పర్యటించడం జరిగింది. దీనిలో భాగంగా మినీ ట్యాంక్ లను పరిశీలించి, వాటిని మరమ్మత్తు చేయాలని, అదేవిధంగా బోర్లను మరమ్మత్తు చేయాలని,అవసరానికి అనుగుణంగా కొత్త మోటార్లను తీసుకువచ్చి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయించి తాగు నీటి సమస్య ఉండకుండా చూడాలని మున్సిపాలిటీ సిబ్బందిని కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్,కాంగ్రెస్ నాయకులు అంజన్ కుమార్ రెడ్డి ,ఉమ్మీగారి వెంకటేష్,ఫారూక్ అలీ,బాలరాజు,కుర్వ బీరప్ప,ఎరుకలి పెద్ద భీమన్న, ఎం బి ఎల్ రఘు,చెన్నప్ప,రామాంజనేయులు,బొల్గం శ్రీను,వర్కుటి లక్ష్మి రెడ్డి,బీసు కిరణ్, బీసు భరత్,ఉప్పు వీరేష్,కొండల్, ఉట్కూరు ఉషన్న, బంగి రాజు, మేకల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేస్తే అక్రమ కేసుల

**ప్రభుత్వ కుటిలయత్నాలను అడ్డుకుంటాం.**

**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు.**





**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23( స్కై న్యూస్)** జనవరి 26న అచ్చంపేటలో ఏబీవీపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎదురవేస్తే అక్కడి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నేత పోలీసులతో అక్రమంగా కేసులు నమోదు చేయించారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు తీవ్రస్థాయిలో విరుచుకోపడ్డారు సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తాలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ దదగ్ధంబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండాను ఎగురవేయడం ఓర్వలేక ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముక్తాల శాంతన్ మరియు పూర్వ ఏబీవీపీ కార్యకర్త శీను నాయక్ తో పాటు మరో ఎనిమిది మందిపై వంశీకృష్ణ అక్రమంగా అట్రాసిటీ కేసులు నమోదు చేయించారని విమర్శించారు. విద్యార్థి సంఘ నాయకులను భయభ్రాంతులకు గురి చేసేందుకు ఇలాంటి అక్రమ కేసులు బనాయించాలని జాతీయ జెండా ఎగురవేయాలంటే పోలీసుల అనుమతి తీసుకోవాలని పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ సంయుక్త కార్యదర్శి శివ జిల్లా కే లో భరత్ కన్వీనర్ రమేష్ నాయకులు దేవిక డానియల్ భరత్ జీవన్ విష్ణు చరణ్ సాయి తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలి



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (స్కై న్యూస్)** ఆలూరి శారద రాజు అనే నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ కోరారు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భర్త వదిలి వెళ్లడంతో శారద ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తున్నారని కావున ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఒంటరి మహిళకు చెల్లించే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు జాతీయ అధ్యక్షులు నందం నరసింహారావు పిలుపు మేరకు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు

## సల్మాన్ ఇంజనీరింగ్ చదువుల నిమిత్తం

**లాప్టాప్ ను అందజేసిన మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు**



**దేవరకద్ర ఫిబ్రవరి 23 (స్కై న్యూస్);** శాసనసభ్యులు జి,మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం దేవరకద్ర పట్టణంలోని రైల్వేస్టేషన్ ఏరియాకు చెందిన ఖాదర్ కుమారుడు సల్మాన్ ఇంజనీరింగ్ చదువుల నిమిత్తం లాప్ టాప్ ను మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆమనగల్లు మున్సిపాలిటీలో పనులు ప్రారంభం

**నూతన పాలకవర్గం సమస్యలపై సమరసంఖం**



**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఫిబ్రవరి 23 :-** రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్ మున్సిపాలిటీలో ఇటీవలే నూతనంగా ఎన్నికైనా మున్సిపల్ చైర్మన్ పాలకవర్గం పనులపై దృష్టి పెట్టారు మున్సిపాలిటి పరిధిలోని ఆరో వార్డులో పగిలిపోయిన మంచినీటి పైపులు దగ్గరుండి పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ పత్యా నాయక్, మాజీ వార్డు సభ్యులు పూసల సత్యం, నూతన వార్డు కౌన్సిలర్లు దేరంగుల వెంకటేష్, వాటర్ బాబా, ధోని కుమార్, రాజేందర్, మోహన్, వెంకటేష్, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం...



**జోగులాంబ గద్వాల, ఫిబ్రవరి 23(స్కై న్యూస్):**పౌరులు తమ హక్కులు కాపాడుకునేందుకు, అన్ని రకాల వేధింపుల నుంచి బయటపడడానికి ఉన్న వివిధ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు ఉద్దేశించిన పోస్(ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్)-2013 చట్టంపై సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) నర్సింగరావు తో పాటు ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పోస్ చట్టం 2013లో వచ్చినప్పటికీ సమాజంలో నేటికీ మహిళలపై వేధింపులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లైంగిక వేధింపుల బారిన పడిన బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేసినప్పుడే వేధింపులకు పాల్పడిన వారికి శిక్షలు పడి భవిష్యత్తులో ఎవరు కూడా అలాంటి తప్పులు చేయకుండా ఉంటారన్నారు. చట్టం సమర్థవంతంగా అమలు కావడానికి ఉద్దేశించిన వివిధ కమిటీలను సమర్థవంతంగా పనిచేసేలా రూపొందించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సూచించారు.అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ నైతిక విలువల గురించి నీతులు చెప్పడమే కాదు వాటిని మనం పాటించినప్పుడే సమాజంలో ప్రతి ఒక్కరూ సంస్కారవంతమైన జీవనాన్ని గడపడానికి అవకాశం ఉంటుందన్నారు. మన ప్రవర్తన, చేసే ప్రతి పని మంచిదై ఒఉండి భవిష్యత్తు తరాలకు ఆదర్శవంతంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతం పిల్లలు, యువతకు మనం ఏమైనా మంచి విషయాలు చెప్పినప్పుడు కొందరు వినడం లేదంటే అందుకు గల కారణాలపై విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చెడు మార్గాన్ని ఎంచుకున్నప్పుడు కలిగే పరిణామాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని జాగ్రత్తగా ఉంటే ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించిన వాళ్ళమవుతామని తెలిపారు. మహిళల సంక్షేమానికి ఉద్దేశించిన చట్టాలపై విస్తృతమైన ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోస్ చట్టం కట్టుదిట్టంగా అమలు కావడానికి సహకరించేందుకు ఏర్పాటు చేస్తున్న కమిటీలు నిబద్ధతతో పనిచేస్తూ ముందుకెళ్లాలన్నారు. మహిళలపై లైంగిక వేధింపులను సమూలంగా నిర్మూలించేందుకు కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టరు పిలుపునిచ్చారు.అనంతరం పోస్ చట్టం - 2013 పై రూపొందించిన గోడ పత్రికలను ముఖ్య అతిథులు పలువురు జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సునంద, ఇతర జిల్లా అధికారులు, వివిధ మండలాల తహసిల్దార్లు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**





**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (స్కైన్యూస్)** కుమ్మెర సర్పంచ్ సర్పంచ్ తుకారం రెడ్డిని సస్పెండ్ చేయాలని అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిపై దాడి చేసిన నిందితులపై హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాలు బాధిత కుటుంబాలతో కలిసి నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి ఆయన హాజరై సంఘటన వివరాలను తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హత్యా రాజకీయాలను పెంచి పోషిస్తుందని కుమ్మెర సంఘటనలో రెండు నెలల చిన్నారి మృతి చెంది వారం రోజులైనా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు నామమాతపు కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం దారుణమని విరుచుకుపడ్డారు వారి వ్యవహార శైలితో హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నట్టు అర్థం అవుతుందని విమర్శించారు. పోలీసులు బాధితుల ఫిర్యాదును పట్టించుకోకుండా వారిపైనే కేసులు నమోదు చేయడం పెత్తందారి విధానాలకు నిదర్శనమని రాజకీయ ఒత్తిడికి గురవుతున్నట్లు తెలుస్తుందని వెంటనే ఒత్తిడి లకు గురికాకుండా దోషులను శిక్షించి బాధితులకు అండగా నిలవాలని కోరారు. అగ్రకుల పెత్తందారులపై కేసులు నమోదు చేయాలని ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్నారి హత్యకు కారణమైన శ్రీనివాస్ రెడ్డి మధు రెడ్డి శ్రీకాంత్ రెడ్డి తో పాటు మరో నలుగురు భూస్వాములపై కేసులు నమోదు చేయాలని 100 రూపాయలు ఇస్తేనే గుడిలోకి దర్శనానికి అనుమతి ఇస్తామని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు రజక దళిత మహిళలను కుటుంబ సభ్యులను గుడిలోకి రానీయకుండా తోసి వేయడం కొబ్బరికాయల రూములో వేసి ఇష్టం వచ్చినట్లు దాడి చేయడం వల్ల మౌనిక అనే మహిళ సంకలో ఉన్న చిన్న పాపను పక్కనపెట్టి కాళ్లపై వేడుకునేందుకు వెళ్లిన కనికరం చూపకుండా తన్నడం వల్లే చిన్నారి మృతి చెందిందని అన్నారు పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకపోవడం చట్ట వ్యతిరేకమని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశయ్య తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధర్మానాయక్ శ్రీరామ్ నాయక్ సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు నాయకులు దేశ్యా నాయక్ కందికొండ గీత ఆంజనేయులు రామయ్య అశోక్ మధు నరసింహ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**రాష్ట్ర కన్వీనింగ్ కమిటి మెంబర్ ఎం. సత్యనారాయణ**

**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్వో సంగీత కు వినతి**



**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఫిబ్రవరి 23 :-** రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటి మెంబర్ మిద్దెల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్వో సంగీత కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రన్నీ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ఉన్న జిల్లానే కాకుండా తెలంగాణ ఎర్త్ వైడ్ ఫ్రీ బస్సు పాసు ఇవ్వాలని పిఆర్ జిఐ,ఆర్ఎన్ఐ, రిజిస్ట్రేషన్ ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని జర్నలిస్టుల పిల్లలకు ఎంతవరకు చదివితే అంతవరకు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత విద్యను అందించాలని పిఆర్ జిఐ, ఆర్ఎన్ఐ, పత్రికల జర్నలిస్టులకు నివాసయోగ్యమైన ప్రాంతాల్లో ఇంటి స్థలం కేటాయించి ఇల్లు కట్టుకోవడానికి పూచీకత్తు లేకుండా రుణ సదుపాయం కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న మాదిరిగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని జర్నలిస్టులకు ఉచిత భీమా సౌకర్యం కల్పించాలని చనిపోయిన జర్నలిస్టుకు రూపాయలు 10లక్షల బీమా సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు ఇప్పటికే నూతనంగా తీసుకొచ్చిన జీవో 252 ప్రకారం జర్నలిస్టులతో పాటు డెస్క్ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డుల విషయంలో అన్యాయం జరిగే పరిస్థితి నెలకొందనీ కాబట్టి జీవో సవరణతో పాటు అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ బేధాభిప్రాయాలు లేకుండా చిన్న మధ్యతరగతి పత్రికలకు ఎలాంటి తేడాలు లేకుండా చిన్న మధ్యతరగతి పత్రికల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలని అదేవిధంగా ఎంప్యానల్ మెంట్ లేని పత్రికలకు కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలని కోరారు స్పందించిన డిఆర్వో సంగీత సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు మల్లేష్, శ్రీను, మధు, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పర్వతాలు, మల్లేష్, ప్రశాంత్ రమేష్, మహేందర్, నరేందర్, రాము, నరేందర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర ఎమ్మెల్యే జి ఎం ఆర్ స్పీడ్ కు ఫిదా అయి బి.ఆర్.ఎస్ సైన్యం కండువా మార్చేశారు..



**దేవరకద్ర ఫిబ్రవరి 23 (స్కై న్యూస్);** అటు అభివృద్ధిబి ఇటు సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే జి ,మధుసూదన్ రెడ్డి స్పీడుకు ఫిదా అయి బిఆర్ఎస్ సైన్యం కండువా సోమవారం మార్చేశారు. సీన్ కట్ చేస్తే మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి నేతృత్వంలో బిఆర్ఎస్ కోటలో భారీ చీలిక వచ్చింది. బిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా మెయిన్ పిల్లర్ సయ్యద్ జాకీ తో పాటు భారీగా యువనేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.కాంగ్రెస్ గూటికి చేరిన యువ కిశోరాలుబినవీన్ గౌడ్, మున్నూరు నాని, రఘు, వంశీకృష్ణ, రాహుల్ సింగ్. ఇలా ఒకరా ఇద్దరా ఏకంగా ఒక పెద్ద దండే ఎమ్మెల్యే సమక్షంలో చేయి కలిపింది. ఎమ్మెల్యే డెవలప్‌మెంట్ ప్లాన్స్ చూస్తుంటే ముచ్చటేస్తోంది అని అందుకే ఆయన టీమ్‌లో మేమూ భాగస్వాములం అవుతున్నాం అంటూ చేరిన నాయకులు గర్వంగా చెబుతున్నారు.స్వయంగా కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఒకేసారి ఇంతమంది యువ నాయకులు పార్టీ మారడంతో దేవరకద్రలో పొలిటికల్ హీట్ పెరిగింది.లిస్టులో ఉన్న మరికొందరు కేశవులు, బోయ విజయ్, జగన్ చారి, డీజే చింటూ, కెంగూరి శివ, బీసు శివ, బండ విజయ్, డిజె శ్రీను, నాగరాజు, బాలరాజు, అక్షయ్, వేణు, అమూల్యానాయక్, నరేష్ నాయక్, వెంకటేష్, హాజీ, కురుమూర్తి, గౌస్, పర్శనాయక్, జంగం వెంకటేష్, నరహరి నాయక్, సచిన్ నాయక్, బన్నీ, వినయ్ కుమార్, జానీ, ఆవేజ్, షోయబ్ తో పాటు తదితరులు ఉన్నారు.

# రూ.1.98కోట్ల విలువైన సంక్షేమ చెక్కులు అందించిన ఎమ్మెల్యే

**ప్రతి పేదకుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి**

**పేద ఇంటి ఆడబిడ్డలకు ప్రభుత్వ భరోసా అభినందనీయం**

**ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్**

**అభివృద్ధి, ప్రజా సంక్షేమంకోసం నిరంతరం కృషిచేస్తున్నా**

**కార్పొరేషన్ ఫలితం అభివృద్ధిపై ప్రజలు ఇచ్చిన తీర్పుకు నిదర్శనం**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**





**కొత్తగూడెం ఫిబ్రవరి 23 (స్కై న్యూస్) :** నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, పేద వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం భారీ ఎత్తున సంక్షేమ ఫలాలను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 168 మంది లబ్ధిదారులకు రూ. 1.68 కోట్ల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఒకే దఫాలో పెద్దమొత్తంలో 307 మందికి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మంజూరుకావడం హర్షణీయమన్నారు. అనంతరం, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ చికిత్స పొందిన 72 మంది బాధితులకు రూ. 30.75 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా అందజేశారు. ప్రజాపక్షం వహించే నాయకుడిగా, నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ సాయం అందే వరకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యతని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా పథకాలను అందజేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలితకుమారి, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణప్రసాద్, నాగరాజు, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకుల అహంకారంతోనే చిన్నారి మృతి...

**నిందితులపై హత్యా కేసు నమోదు చేయాలి.**




**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (స్కై న్యూస్)** అగ్రకుల అహంకారంతో రెండు నెలల చిన్నారిని తన్నడం వల్లే మృతి చెందిందని నిందితులపై హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ డిమాండ్ చేశారు సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రజక కుటుంబం పై మల్లన్న జాతరలో అమానుషంగా గ్రామంలోని అగ్రవర్ణాల కు చెందిన కొందరు దాడులు చేసి వేడుకునేందుకు వచ్చిన గణేష్ కుటుంబాన్ని తోసి వేయడంతో పాటు చిన్నారిని తన్నడంతో మృతి చెందిందని ఇలాంటి సంఘటన సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని మండిపడ్డారు వెంటనే బాధ్యత కుటుంబం ఫిర్యాదు చేసిన అందరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితుల పైన కేసులు నమోదు చేయడం దారుణమని మండిపడ్డారు బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక బీసీ సంఘం నాయకులు కాళ్ల నిరంజన్ కుంభం మల్లేష్ గౌడ్ సత్య శిలాసాగర్ శ్రీనివాసులు రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సనాతన ధర్మ పరిరక్షణకు బోర్డు ఏర్పాటు చేయాలి...

**28న బహిరంగ ర్యాలీ.**

**ఒకటిన రౌండ్ టేబుల్ సమావేశం.**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (స్కై న్యూస్)** సనాతన ధర్మ పరిరక్షణ కోసం సనాతన బోర్డును ఏర్పాటు చేయాలని మార్చి 1న ఉదయం 9 గంటల నుండి జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని యోగాసనం విశారద హిందూ ఫౌండర్ అధ్యక్షులు బీరెల్లి చంద్రారెడ్డి గురూజీ కోరారు సోమవారం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణకు ఆహ్వాన పత్రికను అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులను చైతన్య పరుస్తూ గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు హిందూ ధర్మ పరిరక్షణ కోసం రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. కార్మిక వక్తులుగా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. సనాతన బోర్డులు వెంటనే ఏర్పాటు చేయాలని భారతదేశాన్ని హిందూ దేశంగా ప్రకటించాలని గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖను ప్రభుత్వ ఆధీనం నుండి తొలగించాలని భగవద్గీతను పాఠశాల పుస్తకాలలో పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు 28న సనాతన ధర్మ పరిరక్షణకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నాగరాజ్ శోభారాణి వేద శ్రీను రాము శిరీష ప్రతాప్ పద్మ తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి మృతి దుర్ఘటన దారుణం

**రాజకీయ లబ్ధికే మాజీ ఎమ్మెల్యే యత్నం.**

**కుటుంబానికి ఇందిరమ్మ ఇంటితోపాటు ఎక్స్గ్రేషియాకు కృషి.**

**డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే వంశీకృష్ణ.**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (స్కై న్యూస్)** మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో ఈనెల 19న జాతర సందర్భంగా జరిగిన చిన్నారి మృతి దుర్ఘటన దారుణం అని ప్రజా పాలన ప్రభుత్వంలో కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు కృషి చేస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి అన్నారు సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షులు వంశీకృష్ణ మాట్లాడుతూ రెండు నెలల పాప మృతి చెందడం దారుణమని సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్టరీత్య వారిపై చర్యలు తీసుకుంటామని అందుకు ప్రభుత్వం నుండి అధికారులకు పూర్తిగా సహకారం అందిస్తామని వివరించారు. చట్టపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీతోపాటు కలెక్టర్కు సూచించామని ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని చట్టం తన పని తాను చేసుకుంటూ దోషులను శిక్షిస్తుందని వివరించారు. సంఘటనను రాజకీయ లబ్ధి కోసం వాడుకునేందుకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎమ్మెల్యే సీఎంపై విమర్శలు చేయడం తగదని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హయాంలో నియోజకవర్గంలో జరిగిన అరాచకాల జాబితా తమ వద్ద ఉందని ఎప్పుడు కావాలంటే అప్పుడు బయటపెడతామని అన్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో బాధితులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా ద్రోహం చేశారని ఆరోపించారు. బాధిత కుటుంబానికి వారంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రితో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు హత్య కేసు నమోదు చేయాలని కోరడం సరికాదని చట్ట ప్రకారం విచారణలో తేలితే యేసు నమోదు చేస్తారని అన్నారు ప్రజాసంఘాలు పార్టీలు బాధిత కుటుంబం ప్రయోజనాలను కాపాడేందుకే దృష్టి సారించాలని కోరారు ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు మున్సిపల్ చైర్మన్ సునీంద్ర వైస్ చైర్మన్ బాదం రమేష్ మాజీ ఎంపీపీ బండ పర్వతాలు నాయకులు వంకేశ్వరం నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# ఐ.యల్.పి.ఏ మహిళ న్యాయవాదుల సదస్సు జయప్రదం చేయండి...





**కొత్తగూడెం ఫిబ్రవరి 23 (స్కై న్యూస్):** ఫిబ్రవరి 28 న హైదరాబాద్ లో జరిగే ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఐ.యల్.పి.ఏ తెలంగాణ రాష్ట్ర మహిళా న్యాయవాదుల సదస్సు ను జయప్రదం చేయాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాధనాల భానుప్రియ, మహమ్మద్ సాదిక్ పాషా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జనపరెడ్డి గోపి కృష్ణ ప్రసంగిస్తు మహిళా న్యాయవాదులకు వృత్తి నైపుణ్యం లో శిక్షణతో పాటు, న్యాయవాదుల సమస్యలు పరిష్కరం కోసం తీస్కునే చర్యలు గురించి చర్చించి నిర్మాణాత్మక నిర్ణయలు తీస్కోవడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సితక్క ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు సుజాత ఛౌడంటే తో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి లో ప్రముఖ మహిళా న్యాయవాదులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ భాధ్యులు ఆడపాల పార్వతి, మల్లెల ఉషా రాణి, కాకటి నీలివేణి, గుమ్మడి శాంత, లక్ష్మి సరిత, బేబి షామిలి, నకిరేకంటి ఉమా, న్యాయవాదులు రేపాక మనోరమా, కాటబోయిన స్వర్ణలత, నాగ శ్రావంతి, ఇందిరా ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు

# విచారణకు దీక్షా శిబిరానికి రావాలి



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 23 (స్కై న్యూస్)** ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ బాధితులతో మాట్లాడాలని డీఎస్పీ కార్యాలయంలో ప్రయత్నించగా బీఎస్పీ తో పాటు బీసీ సంఘాలు బాధిత కుటుంబం పోలీస్ కార్యాలయంలో సమాచారం చెప్పమని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తున్న టెంటు వద్దకు వస్తే పూర్తి సమాచారం అందించడంతోపాటు అన్ని విధాల సహకరిస్తామని తెగేసి చెప్పారు. పలు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ పోలీసులు పిలిస్తే విచారణకు బాధిత కుటుంబం ఇక్కడికి వచ్చారని మీరు సమాచారం తీసుకోవాలన్న ప్రభుత్వ పాలసీని ప్రకటించాలన్న టెంటు వద్దకు రావాలని డిమాండ్ చేశారు గణేష్ భార్య మౌనికను జరిగిన సంఘటన వివరాలు చెప్పాలని కోరగా టెంట్ వద్దకు వద్దకు వస్తేనే చెబుతానని తమ కుటుంబానికి న్యాయం చేసేందుకు మీరు రావడం సంతోషమని మాకు న్యాయం చేసేందుకు వచ్చిన మీరు మేము నిర్వహిస్తున్న నిరసన దీక్ష శిబిరానికి వస్తే పూర్తి సంఘటన వివరాలను వివరించడంతో పాటు అన్ని అంశాలను చర్చిద్దామని తెలిపి వెళ్లిపోయారు

# పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**






**కొత్తగూడెం ఫిబ్రవరి 23 (స్కై న్యూస్ ):**మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో పబ్లిక్ పరీక్షల నిర్వహణకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు, సి-సెంటర్ కస్టోడియన్లు, మండల విద్యాశాఖాధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని వెల్లడించారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అత్యంత కీలక అంశం కావడంతో పరీక్షల నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు మరియు సెంటర్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు ఎం ఈ ఓ లు), రెవెన్యూ డివిజనల్ అధికారులు ఆర్ డి ఓ లు తమ పరిధిలోని పరీక్షా కేంద్రాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించి నివేదికలు సమర్పించాలని సూచించారు.గతంలో చోటుచేసుకున్న సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశ్నపత్రాల భద్రత, రవాణా, భద్రపరిచే విధానం, సమయపాలన వంటి అంశాల్లో ఎటువంటి లోపం ఉండకూడదని స్పష్టం చేశారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 బి ని అమలు చేయడంతో పాటు, పోలీస్ శాఖ ద్వారా పర్యవేక్షణను బలోపేతం చేయాలని అన్నారు . కాపీచేసే చర్యలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు పరిశీలక బృందాలను నియమించాలని ఆదేశించారు.విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అనుకూల పరిస్థితులు కల్పించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, సరిపడ ఫర్నిచర్, పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు రైటర్ సౌకర్యం, ర్యాంపులు తదితర అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అన్ని పరీక్షా విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది విధిగా తమ ఐడీ కార్డులను ధరించాలని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. ఐడీ కార్డు లేకుండా ఎవరినీ పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించరాదని ఆదేశించారు చీఫ్ సూపరింటెండెంట్లు ప్రభుత్వ నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధించబడినవని, నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, పరీక్షల సహాయ కమిషనర్ మాధవరావు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# మరణానంతరం శరీరాన్ని ప్రభుత్వ కళాశాలకు రాసి ఇచ్చిన ఆర్.ఎం.పి వైద్యురాలు కొండూరి అనూష



**కొత్తగూడెం ఫిబ్రవరి 23 (స్కై న్యూస్ ):**మరణానంతరం శరీరాన్ని ప్రభుత్వ కళాశాలకు రాసి ఇచ్చిన ఆర్.ఎం.పి వైద్యురాలు కొండూరి అనూష. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి నేత్ర, అవయవ ప్రోత్సహకుల సంఘం వ్యవస్థాపకురాలు కమల రాణి కొచ్చెర్ల మాట్లాడుతూ అనూష తన మరణానంతరం వైద్యాకాలశాలకు తన శరీరాని ఇస్తానని కుటుంభసభ్యుల సమక్షీ లొ రాసి ఇవ్వడం చాలా సంతోషాశీగా ఉందని తెలిపారు.వైద్య విద్యార్థులు ప్రయోగానికి ఉపయోగ పడేలా ఈ నిర్ణయం తీసుకోవడం ఆనందం వ్యక్తం చేసారు.మరణానంతరం కూడా కొన్ని జీవితాల్లో వెలుగులు నింపే సమాజ సృహ ఉన్న వాళ్ళు అవసరం.ఇంకెవరైనా నేత్ర, అవయవాలు దానం చేసేవాళ్ళుంటే ఈ నెంబర్ను సంప్రదించాలని 8919569524. ఝాన్సీ రాణి నేత్ర, అవయవ ప్రోత్సహకుల సంఘం వ్యవస్థాపకురాలు కమల రాణి కొచ్చెర్ల అన్నారు.

# నేటి తరానికి ఆదర్శం... కొండా వెంకటప్పయ్య వ్యక్తిత్వం

ఆయన విలువలతో కూడిన నిబద్ధ త కలిగిన రాజకీయ నాయకుడు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ముకొన్న దయా హృదయుడు. స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమానికి ఆద్యుడు, దేశభక్త బిరుదాంకి తుడు. ఆయనే నిస్వార్థానికి నిలు వెత్తు రూపం కొండా వెంకటప్ప య్య. దృఢ సంకల్పం, నిర్మలమైన ప్రవర్తన, అసమాన ధైర్యం, నిశ్చల మైన దీక్షా దక్షత, అరమరకలేని అమాయకత్వం, నిరాడంబర వ్యక్తిత్వం కలగలిపినదే కొండా వెంకటప్పయ్య జీవితం. శ్రోత్రియ కుటుంబంలో జన్మించినా, సనాతన సాంప్రదాయాల పరిధిని అతిక్రమిం చిన భిన్న మనస్తత్వం ఆయనది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం నెరపిన నాయక త్వం ఆయనది. కృష్ణా పత్రికను స్థాపించి తెల్లదొరలపై అక్షర అస్త్ర శస్త్రాలను సంధించిన అక్షర యోధుడు. గాంధీకే దేశ రాజకీయాల లోకి రాక ముందే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా న్యాయవాద వృత్తిని విడనాడి న త్యాగధనుడు.స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు నెలలలో, 1947 డిసెంబరులో కొండా వెంకటప్ప య్య ...స్వాతం త్ర్యం తరువాత పెచ్చుపెరిగిన అవినీతి గురించి మహాత్మా గాంధీకి వ్రాసిన లేఖను బట్టి ఆయన తపన అర్థం అవుతుంది. "మనం మన స్ఫూర్తిగా కోరుకొన్న స్వరాజ్యం అనే ఒకే ఒక లక్ష్యం ప్రజలను మీ వెంట నడిపించింది. ఇప్పుడు ఆ గమ్యం చేరుకోగానే ఈ స్వాతంత్ర్య యోధులలో నీతి నియమాలు అంతరించి పోయాయి. రోజురోజు కూ పరిస్థితి దిగజారి పోతోంది. ప్రజలు కాంగ్రెసును దూషిస్తున్నారు. బ్రిటిషు రాజ్యమే మేలంటున్నారు. ఇప్పుడు స్వతంత్ర దేశంలో కాంగ్రెసు అవినీతికి ఆలవాలమై పోతున్నది. వారిని అదుపు చేయాల్సిన పోలీసు వ్యవస్థ కాంగ్రెసువారి కట్టడి లో ఉండి పోయింది. పైసా ఆదాయం లేని వారు ఇప్పుడు మహా రాజుల లాగా పెద్దపెద్ద కార్లలో తిరుగు తున్నారు. కాంగ్రెసు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తరచూ జోక్యం చేసుకోవడం వలన జిల్లా కలెక్టరులూ, రెవిన్యూ అధికారులూ తమ విధులను సక్రమంగా నిర్వర్తిం చ లేక పోతున్నారు. ఈ పైరవీ కారుల ప్రభావం దుష్ప్రచారం, భయంతో నిజాయితీగల వారు తమ పదవులలో ఉండే పరిస్థితి లేదు."విదేశీ పాలకుల దాస్య శృంఖలాల నుండి విముక్తి కలిగి, స్వతంత్ర భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న అనంతరం కేవలం , నాలుగు మాసాలకే 1947 డిసెం బర్‌లో కాంగ్రెస్ నేతల స్వార్థ చింతన గురించి గాంధీజీకి రాసిన లేఖలోని వ్యథా భరిత హృదయంలో నుండి వచ్చిన బాధతో నిండిన వాక్యాలివి. దీన్ని బట్టి ఆయన నీతి నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థ భావన గురించి స్పష్టం అవుతుంది.కొండా వెంకటప్పయ్య (ఫిబ్రవరి 22, 1866 – ఆగష్టు 15, 1949) 1866, ఫిబ్రవరి 22 న పాత గుంటూరులో జన్మించాడు. ప్రాథమిక విద్య గుంటూరు మిషన్ స్కూలులో, ఉన్నత విద్య మద్రాసు క్రైస్తవ కళాశాలలో పూర్తిచేసి తరువాత బి.ఎల్. పట్టా పొంది, బందరులో న్యాయ వాద వృత్తిని చేపట్టాడు. ఇరవయ్యో శతాబ్ది ఆరంభంలో, జాతిని చైతన్య వంతం చేయడానికి వెంకటప్పయ్య 1902లో వాసు నారాయణరావుతో కలసి కృష్ణా పత్రిక ప్రచురణను



ప్రారంభించాడు. 1905 వరకు ఆయనే ఆ పత్రికను నడిపి, గుంటూరులో స్థిరపడగానే దాని సంపాదకత్వ బాధ్యతలను ముట్నూరు కృష్ణారావుకు అప్పగిం చాడు. న్యాయవాద వృత్తిలో వెంక టప్పయ్య ధనార్జన గురించి ఆయ న పట్టించుకోనే లేదు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ము కొన్నాడు. 1912 మే నెలలో కృష్ణా గుంటూరు జిల్లా రాజకీయ మహా సభ నిడద వోలులో జరిగింది. ఆ సభలోనే కొండా వెంకటప్పయ్య సలహాపై ఉన్నవ లక్ష్మీనారాయణ మొదలగు యువకులు 11 తెలుగు జిల్లాలతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనే విషయంలో మంతనా లు జరిపారు. 1913లో అదే స్థాయి లో మహాసభ బాపట్లలో జరిగింది. కొండా వెంకటప్పయ్య సలహా మేరకు మొదటి ఆంధ్ర మహాసభ (ఆంధ్ర) బి.ఎస్.శర్మ అధ్యక్షతన జరిగింది. దేశవ్యాప్త ప్రచారం కోసం ఏర్పడిన బృందంలో కొండా వెంకట ప్పయ్యదే ప్రధాన పాత్ర. నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభకు ఆయనే అధ్యక్షుడిగా ఉండి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నిర్దిష్ట కార్యక్రమం రూపొందించాడు. 1917లో రాజ్యాంగ సంస్కరణల విషయమై పరిశీలనలు జరపడానికి మాంటేగ్ – చమ్స్‌ఫర్డ్ ప్రతినిధి వర్గాన్ని ప్రభుత్వం నియమించింది. సదరు ప్రతినిధి వర్గం మద్రాసుకు వచ్చిన. సందర్భంలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల విభజన అవసరాన్ని. నొక్కి చెప్పిన ఆంధ్ర ప్రతినిధులలో కొండా వెంకటప్పయ్య ముఖ్యుడు.1918లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏర్పడింది. రాష్ట్ర సాధనలో ఇది తొలివిజయం కాగా, రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి తొలి కార్య దర్శి వెంకటప్పయ్యే. ఆ రోజుల్లో కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లా లు కలసిన నియోజక వర్గం నుంచి పోటీ చేసి కొండా వెంకటప్పయ్య మద్రాసు కౌన్సిలుకు ఎన్నిక య్యాడు. సహాయ నిరాకరణో ద్యమం కొనసాగించడానికి వీలుగా కాంగ్రెసు పార్టీ తన సభ్యుల రాజీనామా కోరగానే కొండా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. తర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడై భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడయ్యాడు.1921 మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలలో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు బెజవాడలో జరిగగా, మహాత్ముని ఆంధ్ర పర్యటన వెంకటప్పయ్య ఆధ్వర్యంలోనే జరిగింది. వేలాది రూపాయల విరాళాలుగా స్వీకరించి స్వరాజ్య నిధికి సమర్పించాడు. పెదనంది పాడు పన్నుల నిరాకరణోద్యంలో పాల్గొన్నందుకు ఆయన మొదటి సారి జైలు శిక్ష అనుభవించాడు.1923లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన దేశబంధు చిత్తరంజన్ దాస్ రాజీనామా వల్ల వెంకటప్ప య్యను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. దుగ్గి రాల గోపాలకృష్ణయ్య అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి అయ్యా డు. గాంధీజీ తలపెట్టిన ప్రతి ఉద్యమానికి ఆంధ్రలో కొండా వెంక టప్పయ్యే ఆ రోజుల్లో నాయకత్వం వహించేవాడు. ఆంధ్ర ఖద్దరుకు యావద్దేశ ప్రచారం లభించడానికి కొండా వెంకటప్పయ్య కృషి ప్రధాన మైనది.1933లో మహాత్ముడు ఆంధ్రలో హరిజన యాత్ర చేపట్టి, అనేక గ్రామాలలో హరిజనుల దేవాలయ ప్రవేశం చేయించాడు. భార్య మృత్యు ఒడిలో ఉన్నప్పటికీ కొండా వెంకటప్పయ్య హరిజన సేవలో నిమగ్నుడై తిరుగుతున్నాడని మహాత్మాగాంధీచేత కొనియాడ బడినాడు.

1929లో సైమన్ కమిషన్ రాక సందర్భంలో, 1930లో ఉప్పు సత్యాగ్రహంలో, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు కొండా వెంకట ప్పయ్య జైలు శిక్షలు అనుభవిం చాడు. 1937లో జరిగిన ఎన్నికల్లో అతను మద్రాసు శాసన సభకు ఎన్నికయ్యాడు. భాషా ప్రాతిపదికన మద్రాసు రాష్ట్రాన్ని ఆంధ్ర, తమిళ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలుగా విభజిం చాలని కొండా వెంకటప్పయ్య శాసన సభలో ప్రవేశ పెట్టిన తీర్మా నం ఏకగ్రీవంగా నెగ్గింది. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో 1920 నుండి 1949లో మరణించే వరకు ఆంధ్ర దేశమే తానుగా వ్యవహరించి ఆంధ్రుల అభిమానానికి పాత్రుడైన గొప్ప వ్యక్తి వెంకటప్పయ్య. ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సభకు కూడా అధ్యక్షుడిగా పని చేశాడు. అఖిల భారత చరఖా సంఘానికి జీవిత కాలం సభ్యుడిగా ఉన్నాడు. గ్రంథాలయోద్యమానికి తోడ్పడ్డాడు. దేశ, రాష్ట్ర రాజకీయాలలో, కాంగ్రెస్ పార్టీ లో తమకంటూ ప్రత్యేక స్థానం ఉన్న కొండా, స్వార్థ రాజకీయ నాయకుల మూలంగా తన ప్రతిభకు, త్యాగానికి సముచిత స్థానం పొందలేక పోయాడు. కొండా వెంకటప్పయ్య 1949 ఆగష్టు 15 న దేశ స్వాతంత్ర్య దినాన లోకాన్ని ఈ వదిలి వెళ్లాడు. ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం కావాలి.

# దేశ తొలి విద్యా మంత్రి అబుల్ కలాం

దేశంలో విద్య అభివృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు అబుల్ కలాం ఆజాదే. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ (నవంబర్ 11, 1888 --- ఫిబ్రవరి 22, 1958) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కా నగరంలో జన్మించారు. ఆయన వంశస్తులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్ లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు/ మౌలానాల వంశం నుండి వచ్చారు. ఆయన తల్లి అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాలు గల ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారత దేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు.1890 లో అయన తమ కుటుంబంతో కలకత్తా వచ్చారు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించారు. ఆయన విద్య ఇంట్లో సాగింది. మొదట తండ్రి పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం నేర్చుకున్నారు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నారు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందారు. ఆయన దివ్య ఖురాన్ పై భాష్యం రాశారు. స్వయంగా కవి సాహితీవేత్త అయిన ఆయన 'ఇండియా విన్స్ ఫ్రీడమ్'ను రాశారు. విదేశాల నుంచి తిరిగి వచ్చాక ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అయిన విషయం ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాలలో, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఆసమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించ సాగారు. ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తున్నాదని భావించారు. మౌలానా అబుల్ కలాం




ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించారు. 1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ –ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు. మౌలానా ఆజాద్, గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయినారు. ఆయనను ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగఢ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై, 1946 వరకు ఆ పదవిలో ఉన్నారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాల పాటు జైలుశిక్ష అనుభవించారు.ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చింది. అంతేకాదు ఆయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్ప బడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వ విద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వ విద్యాలయాలు స్థాపించ బడ్డాయి. ఆయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును "జాతీయ విద్యా దినోత్సవం"గా నిర్ణయించింది.భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో విద్యావ్యవస్థ పటిష్టతకు, విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు అంకిత భావంతో పనిచేశారు. చిన్నపిల్లల్లో ప్రాథమిక విద్యను ప్రోత్సహిం చడానికి పిల్లలను పాఠశాలల్లో చేర్పించడాన్ని ప్రోత్సహిం చారు. పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి జాతీయ కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందించారు. 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించే ఆలోచనను ఆయనే ముందుకు తెచ్చారు. అలాగే "ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను పొందడం వ్యక్తి జన్మహక్కుగా పరిగణించాలి. లేదంటే పౌరులుగా తమ విధులను పూర్తిగా నిర్వర్తించలేరు" అని అబుల్ కలామ్ ప్రాథమిక విద్య గురించి వివరించారు. అంతే కాదు, ఆడపిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో అనేక పథకాలను తీసుకొచ్చారు. ఆయన మార్గదర్శకత్వం మరియు నాయకత్వంలో విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ (యుజిసి)ని విద్యా మంత్రిత్వ శాఖ 1953లో స్థాపించింది. అలాగే 1951లో అబుల్ నాయకత్వంలో మొదటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థాపించ బడింది. ఆయన ఒక దూరదృష్టిగల వ్యక్తి, భవిష్యత్ సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐఐటిల సామర్థ్యాన్ని నమ్ముతారు. "ఈ ఇన్స్టిట్యూట్ స్థాపన దేశంలో ఉన్నత సాంకేతిక విద్య మరియు పరిశోధనల పురోగతిలో ఒక మైలురాయిగా మారుతుంది అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు" అని మౌలానా ఆజాద్ పేర్కొన్నారు.గాంధీజీ ఆయనను "భారత ప్లాటో" అని, గాంధీ , నెహ్రూ ఆయనను మౌలానా, మీర్–ఎ–కారవాన్ అని పిలిచేవాడు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది.

# పాత పాల్వంచ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

**46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**

**భర్త కొత్వాల తోపాటు పాత పాల్వంచలో విస్తృతంగా పర్యటించిన విమలాదేవి**





**పాల్వంచ ఫిబ్రవరి 23 (స్కై న్యూస్ ):**పాత పాల్వంచ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు – రోడ్లు, డ్రైన్లు, పారిశుద్యం, మంచి నీటి సరఫరా, స్ట్రీట్ లైటింగ్ వంటి వసతులు కల్పనకు కృషి చేస్తానని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. తన భర్త రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో కలిసి పాత పాల్వంచలోని రజక బజార్, ముదిరాజ్ బజార్ లలో విమలాదేవి విస్తృతంగా పర్యటించారు.శానిటేషన్, ఎలక్ట్రికల్, వాటర్ సప్లై, మిషన్ భగీరథ సిబ్బందితో పర్యటించి, ప్రజా సమస్యల పరిష్కారానికై సమాలోచనలు జరిపారు.ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ తానెప్పుడూ ప్రజాసమస్యల పరిష్కారానికై ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, వార్డ్ ఆఫీసర్ చందార్కార్, కాంగ్రెస్ నాయకులు వాసుమల్ల సుందర్ రావు, సయ్యద్ యాకుబ్, నిమ్మల మల్లిఖార్జున్, షేక్ ఖాజామియా, షేక్ కరీం, నిమ్మల వెంకట్రావు, పెంకి శ్రీను, ధర్మరాజుల రమేష్, డీవీ, సయ్యద్ వజీర్, ధర్మరాజుల సాయిబాబు, ముదిగొండ శ్రీను, ప్రభాకర్, ముదిగొండ నాగేశ్వరరావు, కుసుమరాజుల సరవయ్య, కుసుమరాజుల కృష్ణ, బూసి శ్రీను, తిరుమలరావు, కిషోర్, యడ్ల ముత్యం, నిమ్మల గోపాలకృష్ణ, నిమ్మల పురుషోత్తమ్, సాంబశివరావు, ఉషా కిరణ్, నిమ్మల మోహన్, బొడ్డు రాములు, బొందిల బాలు, షేక్ యాకుబ్, బండారు తేజ, బొమ్మకంటి సంపత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం వ్యక్తుడికి సహకరిస్తున్న టూరిజం పెంచల్ రెడ్డి..?



**శ్రీశైలం ప్రతినిధి (స్కై న్యూస్) ఫిబ్రవరి 23:** శ్రీశైలం పుణ్యక్షేత్రం నందు అన్య మతస్థుడు డీకే. అన్వర్ భాష అనే వ్యక్తి ఏపీ టూరిజం రోఫ్ వే నందు విధులు నిర్వహిస్తున్న వ్యక్తి తేది 22-2-2026 మధ్యాహ్నం సమయమున అతను క్యారేజ్ బాక్స్ నందు ఆవు మాంసాన్ని, పొట్టేలు మాంసాన్ని తెచ్చుకొని దేవస్థానం ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఉన్నటువంటి రోఫ్ వే లో విధులు నిర్వహిస్తున్నటువంటి వ్యక్తి వీడియోలు ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా మా దృష్టికి వచ్చిన తదుపరి శ్రీశైల దేవస్థానం అధికారులకు తెలియజేసిన అధికారులు అక్కడ ఉన్నటువంటి ఏపీ టూరిజం శ్రీశైలం మేనేజర్ పెంచల్ రెడ్డి అనే వ్యక్తికి సమాచారం ఇచ్చారని అతను తెచ్చుకున్నటువంటి క్యారేజ్ బాక్స్ ని దేవస్థానం అధికారులు రోఫ్ వే లో పని చేస్తున్నటువంటి అందరి క్యారేజ్ బాక్సులు చూస్తుండగా అతను టికెట్ కౌంటర్లో పెట్టుకున్నటువంటి క్యారేజ్ బాక్స్ ని అక్కడి నుంచి మాయం చేసాడు. అతనిపై సమగ్ర విచారణ చేసి దేవస్థానం అధికారులు అన్య మతస్థుడుపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని అతని విధుల నుండి తొలగించాలని నరేంద్ర మోడీ విచార్ మంచ్ సౌత్ ఇండియన్ అధ్యక్షులు అంతిరెడ్డి అరవింద్ రెడ్డి, 8686596596 పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్న బిజెపి కౌన్సిలర్ అశోక్, బిజెపి నాయకులు

**సుమారు 7 కోట్ల నిధులతో వార్డులో అభివృద్ధి**

**ఎవరేమనుకున్నా సరే పార్టీలకు అతీతంగానే ఉంటా**

**ఎమ్మెల్యే వీలపల్లి శంకర్**



**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్) ఫిబ్రవరి 23 :–** రంగారెడ్డి జిల్లా షాద్ గర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి 9వ వార్డు కౌన్సిలర్ఉన్నారు ఈ అశోక్ ప్రత్యేకంగా కలుసుకున్నారు స్థానిక మున్సిపల్ చైర్మన్ అగనూరు బసవేశ్వర్, అదేవిధంగా మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులను శాలువాలతో సన్మానించారు కౌన్సిలర్ అశోక్ వెంట బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి తదితర నాయకులు ఉన్నారు ఈఉన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడారు పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడమే నా ఉద్దేశమని కొందరు తన లక్ష్యం తెలియక పిచ్చి మాటలు మాట్లాడుతుంటారని అలాంటి వారిని పట్టించుకోబోనని ఎవరితో ఎప్పుడూ ఇలా ఉండాలో తనకు తెలుసని ఈ నేపద్యంలో 9వ వార్డు బిజెపి కౌన్సిలర్ ప్యాట అశోక్ కు అండగా నిలిచి దాదాపు ఏడుకోట్ల రూపాయల అభివృద్ధి పనులను వార్డులో చేపడతామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు బిజెపి కౌన్సిలర్ రాజకీయాల్లో కచ్చితంగా వచ్చి వార్డు అభివృద్ధి కోసం తనను కలిశారని తాను కూడా స్పందించానని 9వ వార్డులో సుమారు 7 కోట్ల రూపాయల నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ పనులను జాగ్రత్తగా చేసుకోవాలని అశోక్ కు సూచించినట్లు ఎమ్మెల్యే మీడియాకు తెలిపారు ఎన్నికలప్పుడే రాజకీయాలని ఆ తర్వాత కలిసి అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని అన్నారు తన నియోజకవర్గంలో మీడియాకు స్వేచ్ఛ కల్పించానని కొందరు తమ ఇష్టానుసారంగా వార్తలు రాసుకుంటున్నారని అది వారి విచక్షణకే వదిలేశానని ఎమ్మెల్యే అన్నారు కొందరు మున్సిపాలిటీలో చెత్తగా ఓడిపోతుందని రాశారని మరికొందరు ప్రోటోకాల్ పేరిట తప్పుడు రాతలు రాస్తున్నారని అయినా వీటిని పట్టించుకోబోనని సమయం వచ్చినప్పుడు అన్ని విషయాలు తెలుస్తాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు తను మీడియాను గౌరవిస్తానని కానీ తప్పులు రాస్తే ప్రజలు కార్యకర్తలు క్షమించాలని ఎమ్మెల్యే సున్నితంగా హెచ్చరించారు ఎవరేమనుకున్నా తను అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగానే ఉంటానని ఇతర పార్టీ నాయకులు నిరంతరంగా వచ్చి అభివృద్ధి విషయంలో తనతో చర్చించవచ్చు అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



## బిగ్‌బాస్ తరహాలో కొత్త రియాలిటీ షో..

### ఆ 10 జంటలు వీళ్లేనా?

రియాలిటీ షోలంటే జనాలకు భలే ఇష్టం. రీల్ లైఫ్‌లో సెలబ్రిటీలను చూసి ఆరాధించే ప్రేక్షకులు వారు రియల్ లైఫ్‌లో ఎలా ఉంటారో తెలుసుకోవాలని తెగ తహతహలాడుతుంటారు. అందుకేగా బిగ్‌బాస్ షో అనేక భాషల్లో ఫేమస్ అయింది. బిగ్‌బాస్ తరహాలోనే హిందీలో ఇటీవల ద 50 అనే షో కూడా మొదలైంది. ఇప్పుడు తెలుగులో ఒక కపుల్ షో రాబోతోంది. అదే మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్. ది అల్టిమేట్ టెస్ట్ ఆఫ్ లవ్ అనేది క్యాప్షన్.

**10 జంటలు - 70 రోజులు**

ఈ షోలో సెలబ్రిటీ జంటలు మాత్రమే పాల్గొననున్నారు. అందులో పెళ్లయినవాళ్లున్నారు. పెళ్లి చేసుకోకుండా డేటింగ్‌లో ఉన్నవారూ ఉన్నారు. 10 సెలబ్రిటీ జంటలు ఒక అద్భుతమైన విల్లాలో 70 రోజులపాటు ఉండనున్నారు. ఈ జంటల మధ్య ప్రేమ, రొమాన్స్, డ్రామా.. ఇలా అన్ని ఎమోషన్స్ చూపించనున్నారు. షో నిర్వాహకులు పెట్టే ప్రేమ పరీక్షలను వీరు ఎలా దాటుతారు? అన్నది ఆసక్తికరంగా ఉండనుంది.

**ఆ జంటలెవరంటే?**

ప్రస్తుతం సోషల్‌మీడియాలో వినిపిస్తున్న ఊహాగానాల ప్రకారం ఆ 10 జంటలెవరో ఓసారి చూసేద్దాం.. అమర్‌దీప్‌- తేజు, హరిత- హరీశ్, ప్రియాంక- శివకుమార్, అంజలి - పవన్ సంతోష్, నటరాజ్ మాస్టర్- నీతూ, సోనియా సింగ్- సిద్ధు, జబర్దస్త్ నూకరాజు- ఆసియా, సాంద్రా- మహేశ్‌బాబు, వాసంతి - పవన్ కల్యాణ్, శుభశ్రీ రాయగురు- అజయ్.

**అప్పుడే ప్రారంభం?**

వీరిలో అమర్‌దీప్, హరీశ్ (మాస్క్ మ్యాన్), ప్రియాంక జైన్, నటరాజ్ మాస్టర్, వాసంతి కృష్ణన్, శుభశ్రీ.. వీళ్లందరూ బిగ్‌బాస్ ద్వారా బుల్లితెర ఆడియన్స్‌కు దగ్గరైనవారే! మార్చి 2వ వారంలో ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్‌లో ఈ షో మొదలు కానున్నట్లు తెలుస్తోంది. ఓటీటీలో వచ్చిన బిగ్‌బాస్ అగ్నిపరీక్ష బాగానే హిట్టయింది. మరి మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్ ఎలాంటి స్పందన తెచ్చుకుంటుందో చూడాలి!



## ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’ ఓటీటీ రిలీజ్ ఫిక్స్..

మాస్ రాజా నటించిన ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’ ఓటీటీ రిలీజ్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు గుడ్ న్యూస్ అందింది. థియేటర్లలో విడుదలైన తర్వాత నెల రోజుల్లోనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి రావాల్సి ఉన్న ఈ చిత్రం, అనూహ్యంగా ఆలస్యం కావడంతో ప్రేక్షకుల్లో గందరగోళం నెలకొంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా త్వరలోన్నే జుజు5లో స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతోంది. సినిమా డిజిటల్ రిలీజ్ ఆలస్యం కావడానికి ప్రధాన కారణం ఇతర భాషల డబ్బింగ్ పనులేనని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఒకేసారి విడుదల చేయాలని జీ5 ప్లాన్ చేసినట్లు సమాచారం. మల్టీ లాంగ్వేజ్ స్ట్రాటజీతో పాన్-ఇండియా స్థాయిలో ప్రేక్షకులను చేరుకోవాలన్నదే ఈ నిర్ణయానికి కారణంగా తెలుస్తోంది. ఇటీవల చిరంజీవి నటించిన ‘మన శంకర వరప్రసాద్ గారు ’ చిత్రాన్ని ఏడు భాషల్లో విడుదల చేసి మంచి స్పందన పొందిన నేపథ్యంలో, అదే తరహా వ్యూహాన్ని ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’ విషయంలోనూ అమలు చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి కిషోర్ తిరుమల దర్శకత్వం వహించారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటించి ప్రేక్షకులను అలరించారు. థియేటర్లలో మంచి వినోదాన్ని పంచిన ఈ చిత్రం, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుంది. ఐదు భాషల్లో ఒకేసారి విడుదలవుతుండటంతో ఈ సినిమా మరింతమంది ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజ ఫ్యాన్స్‌తో పాటు ఇతర భాషల ప్రేక్షకులు కూడా ఈ ఎంటర్టైనర్‌ను ఆస్వాదించే అవకాశముంది. థియేటర్లలో మిస్ అయిన వారు ఇప్పుడు ఓటీటీలో ఈ చిత్రాన్ని వీక్షించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొత్తానికి, ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’ డిజిటల్ రిలీజ్‌తో మాస్ రాజా అభిమానులకు మరోసారి ఫుల్ ఎంటర్టైన్‌మెంట్ దక్కనుంది. త్వరలో అధికారిక రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నట్లు సమాచారం.



## ఆ హిట్ సినిమా నా బయోపిక్.. ఒకేసారి 26 క్లియర్ చేశా

హీరోగా రెండు సినిమాలు చేసినప్పటికీ ఒక్కటీ సక్సెస్ కాలేదు. అయినా సరే వరస వివాదాలతో వార్తల్లో నిలిచాడు చంద్రహాస్. ఈ నెల ప్రారంభంలో ‘బరాబర్ ప్రేమిస్తా’ మూవీతో థియేటర్లలోకి వచ్చాడు. ఇదొక సినిమా ఉందని కూడా తెలియనంతగా ఇలా వచ్చి అలా వెళ్లిపోయింది. దీని రిలీజ్ టైంలోనే ‘గుంజీ గుంజీ’ అనే బూతు పాట పాడి వివాదానికి కారణమయ్యాడు. ఓ జర్నలిస్టుకి వార్నింగ్ ఇచ్చి హాట్ టాపిక్ అయిపోయాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఇతడు.. తన గురించి మరిన్ని ఆసక్తికర విషయాల్ని బయటపెట్టాడు. ఇప్పటికీ తాను ఇంకా పూర్తిగా మెచ్యూర్ కాలేదని చెప్పిన చంద్రహాస్.. అప్పట్లో ఏ మాత్రం కోపం వచ్చినా సరే ఎవరనేది చూడకుండా చేయెత్తి కొట్టేసేవాడినని చెప్పుకొచ్చాడు. అలానే ప్రదీప్ రంగనాథన్ తీసిన ‘డ్రాగన్’ సినిమా తన బయోపిక్ అని అన్నాడు. అందులో చూపించినట్లే.. తాను కూడా నిజజీవితంలో చివరి సెమిస్టర్‌లో ఒకేసారి 26 సబ్జెక్టులు క్లియర్ చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నాడు. అప్పట్లో తన తండ్రి స్పైడర్ మ్యాన్ డ్రస్ కొనిస్తే.. దాన్ని వేసుకుని కింద ఇంటిలో ఉన్న పిల్లలకు చూపిస్తే.. డ్రస్ వేసుకుంటే సరిపోదు. స్పైడర్ మ్యాన్‌లా ఎగరాలి అని చెప్పేసరికి రెండో ఫ్లోర్ నుంచి కిందకు దూకేశానని కూడా చంద్రహాస్ చెప్పుకొచ్చాడు. అవకాశం లభిస్తే దర్శకులతో రాజమౌళి, సందీప్ రెడ్డి వంగాతో పనిచేయాలని అనుకుంటున్నట్లు కూడా చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ ఈ వీడియో బిట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

చంద్రహాస్ విషయానికొస్తే టీవీ నటుడు ప్రభాకర్ కొడుకు. తొలుత ‘రామ్‌నగర్ బన్నీ’ అనే మూవీ చేశాడు. 2024లో ఇది థియేటర్లలోకి వచ్చింది. ఏ మాత్రం ఆకట్టుకోలేకపోయింది. దీని ప్రమోషన్ల టైంలోనే కాస్త వింతగా ప్రవర్తించడం, మాట్లాడటంతో యాటిట్యూడ్ స్టార్ అని ట్రోల్ చేశారు. ఈ పేరుని తనకు ట్యాగ్‌గా పెట్టేసుకున్న చంద్రహాస్.. తొలి రెండు మూవీస్‌కి అదే ట్యాగ్ వేసుకోవడం విశేషం.

## జాతకం ప్రకారం.. ముందే థియేటర్లలోకి శ్రీ విష్ణు ‘విష్ణు విన్యాసం’

కథను నమ్మి సినిమాలు చేస్తూ.. ప్రేక్షకులకు కావాల్సిన వినోదాన్ని అందించే పనిలో బిజీగా ఉన్న యాక్టర్లలో ముందు వరుసలో ఉంటాడు శ్రీ విష్ణు విలక్షణమైన పాత్రలతో ఇంప్రెస్ చేసే శ్రీ విష్ణు తాజాగా ‘విష్ణు విన్యాసం’ మూవీ చేస్తున్నాడని తెలిసిందే. క సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్నఈ మూవీ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఒంగోలు నేపథ్యంలో ఉండబోతున్న ఈ చిత్రంలో శ్రీ విష్ణు ‘చిన్నూ’ అనే పాత్రలో కనిపించనున్నాడు. జాతకాలు, వాస్తుపై విపరీతమైన నమ్మకంతో శ్రీ విష్ణు చేసే పనులు, దాని చుట్టూ తిరిగే ఎలిమెంట్స్ నేపథ్యంలో సాగే టీజర్‌లో శ్రీ విష్ణు యాస, డైలాగ్స్ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని ముందుగా ఫిబ్రవరి 28,2026న థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే ఒక రోజు ముందుగానే సినిమా రాబోతుంది. జాతకం ప్రకారం... ఈ ఫిబ్రవరి 27 నుంచి థియేటర్లలో నవ్వుల వర్షం కురుస్తుంది. మీ జాతకంలో నాన్ స్టాప్ ఫన్ దోషం మొదలవుతుంది..అంటూ మేకర్స్ నయా రిలీజ్ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ చిత్రానికి రాధన్ సంగీతాన్ని అందిస్తుండగా, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మిస్తున్నారు. శ్రీ విష్ణు నటించిన యాక్షన్ థ్రిల్లర్ ‘మృత్యుంజయ్’ ఫిబ్రవరి 27న రిలీజ్ కావాల్సి ఉండగా.. మార్చి 6కు విడుదల వాయిదా పడ్డది.



